Regd N H 45 1925 Estd
GOLKONDA PATRIKA HYDERABAD

సంపుటి: 8 సంచిక: 195
4 పేజీలు : వెల 0-1-0
హైదరాబాద్: సోమవారం
22—8—1955

22/8/55 తెలంగాణా జాతీయ దినపత్రిక

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమ రెడ్డి ఎం. ఏ;

100792

గోవా సత్యాగ్రహంలో పాలొన

సింహళ పౌరుల వాంఛ

నిశాపూర్, ఆగస్టు 21 ప్రధాని నెహ్రూ నేపాల్ పట్లా డుచు గోవాలో పోర్చుగీసు పాలనకు వ్యతిరేకంగా సత్యాగ్రహంలో పాల్గొనడానికి తాను, తన మిత్రులు కొందరు సంసిద్ధులయినట్లు ఒక సింహళ పౌరునుండి తనకొక లేఖ చేరిందని వెల్లడించారు.

సత్యాగ్రహం విషయమై భారత ప్రభుత్వానికి ఎట్టి సంబంధమూ లేదని అయితే అయినా అన్యాయం ఎక్కడ జరుగుచున్నా ఏ వ్యక్తి అయినా సత్యాగ్రహం చేయవచ్చునని అది తన హక్కు అని నెహ్రూ అన్నారు.

గోవా విమోచనమే మన లక్ష్యం: దాన్ని తప్పక సాధించగలం

పోలీసు చర్య మాత్రం ఎన్నటికీ జరగదు

నెహ్రూ విధానం విజయాన్ని సాధించి తీరుతుందని శ్రీ ధేబర్ విశ్వాసం

న్యూఢిల్లీ, ఆగస్టు 21

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ధేబర్ ఇక్కడ గాంధీ మైదానంలో నేటి సాయంత్రం ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఎవ్వరినుండి ఎట్టి ప్రేరేపణం వచ్చినా తన శాంతి పదంనుండి పైదోలగి గోవాపై పోలీసు చర్య గైకొనడం జరగదని ఉద్ఘాటించారు.

పోలీసు చర్యతో గోవా సమస్యను పరిష్కరించాలని ఆలోచన ఏ పరిస్థితులలోనూ భారత ప్రభుత్వానికిగాని, కాంగ్రెసుకుగాని రాదని శ్రీధేబర్ అన్నారు.

"శాంతియుతమైన అహింసాత్మక పద్ధతులతో కాంగ్రెసు దేశానికి స్వాతంత్ర్యాన్ని కాంగ్రెసు సాధించినది. అదే పద్ధతుల్ని ఉపయోగించి గోవాను పరదేశ పాలనలోనుండి విముక్తం చేయాలని కాంగ్రెసు నిశ్చయించింది" అని శ్రీధేబర్ అనగా సభలో హర్షధ్వానాలు చెలరేగినవి.

"గోవా విషయమై నేటి కాంగ్రెసు విధానాన్ని వ్యతిరేకిస్తూ దేశమంతా 'కాంగ్రెసుకు ఎదురుతిరిగినేను కట్టించుకోను. ఈ సమస్యను పరిష్కరించడంలో మనం అనుసరించే శాంతియుత పద్ధతిని విడువబోము" అని ఆయనన్నారు.



పోలీసు చర్య జరిపితే పచ్చయి ఇబ్బందుల్ని గుర్తించవలసిందిగా ఆయన భారత ప్రజలకు విజ్ఞప్తిచేశారు అట్టిచర్య భారతదేశ విదేశాంగ విధానానికి విరుద్ధమైనది ప్రపంచానికి శాంతి, అహింసా సందేశాన్ని భారతదేశం యిచ్చింది. "చివరకు గోవాపై శాంతి విధానం విజయం పొంది గోవా ఇండియాలో విలీనం కాగలదనడంలో శంక ఎట్టి సందేహంలేదు" అని శ్రీ ధేబర్ అన్నారు.

పోర్చుగీస్‌లచే డమ్‌డమ్ గుండ్ల ఉపయోగం

సత్యాగ్రహుల కవాల పరీక్షించడం వల్ల తేలిన అంశం

సావంత్‌వాడి, ఆగస్టు 21

పోర్చుగీసు సైనికులు శాంతియుతులగు భారత సత్యాగ్రహులపై కాల్పులు జరుపుటలో డమ్‌డమ్ బుల్లెట్లు వాడినారని తెలుస్తున్నది- అంతర్జాతీయ న్యాయసూత్రాల ప్రకారంయుద్ధములపై కాదుగదా ఇంతటి పుల్లపై కూడా ఇవి వాడగూడదని ప్రపంచమంతా నిషేధించబడినవట-

రెండవ ప్రపంచ యుద్ధములోను ఈ గుండ్లు ఉపయోగించబడలేదు-

పోర్చుగీసు కాల్పులవల్ల మరణించిన బుధకార్ చౌధరి సర్దార్ కల్నల్ సింగ్‌రాజ్ భాయుహంకాలేకర శవాల పరీక్షించడం వల్ల ఈ గుండ్లు ఉపయోగించబడినవని తేలినది.

(యు- పి- ఐ)

...—యజమానురాలి హత్య

ముద్దాయికి మరణశిక్ష విధింపు

అహ్మదాబాద్, ఆగస్టు 21

ఒకయింటిలోపనిచే సేవాడుగృహిణిని హత్యచేసినందుకు సెషన్ జడ్జి శ్రీఎస్. సి. భట్ మరణశిక్షను విధించారు.

పోపట్ జెసింగ్‌అనే తనుద్దాయి ఏప్రిల్ 14 వతేదీన శ్రీమతి ఊర్మిళాబెన్ అనే యింటి యజమానురాలిని నాలుగు సార్లు కత్తితో పొడిచాడని ఆమె కెంటనే మరణించినదని ప్రాసిక్యూషన్ కథనం.

అయితే ప్రభుత్వం ప్రస్తుత విధానాన్ని మార్చుకొనదని ప్రధాని నెహ్రూ ఉద్ఘాటన

నిశాపూర్, ఆగస్టు 21

'గోవాను పోర్చుగీసు పాలననుండి విముక్తంచేయడమే మన లక్ష్యం. ఈ లక్ష్యాన్ని సాధించగలమనడంలో నాకెట్టి సందేహము లేదు. అయితే ప్రభుత్వం ప్రస్తుత విధానాన్ని మార్చుకొనదు' అని ప్రధాని నెహ్రూ నేడు ఉద్ఘాటించారు. మృతవీరుల పట్ల విచారాన్ని వెలిబుచ్చడం గాక స్వతంత్ర సమరంలో వారుచూపిన మార్గదర్శకత్వానికి గర్వపడాలనికూడ నెహ్రూ అన్నారు.

ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ నేడు యు. పి కాంగ్రెసు కమిటీ ముగింపు సమావేశంలో ప్రసంగిస్తూ "మన ప్రభుత్వానికి చెందినంతవరకు అది మనం నిర్దేశించిన మూలవిధానానికి అది కట్టుబడివుంటుంది. మనం పోర్చుగీసు పాలననుండి గోవాను విముక్తం చేయడానికే ఉద్యమించాలి. మన ఆశయాన్ని సాధించగలుగుటడం నాకనందేహంలేదు" అనిఅన్నారు.

శ్రీ నెహ్రూ ఈ సమావేశంలో ఎక్కువగా గోవా సమస్యను ఎత్తుకొన్నారు. గోవాలో ఆగస్టు 15 న జరిగిన దురదృష్టకర సంఘటనల అనంతరం సహజంగా భారతావని ఆగ్రహ ప్రజలలో వైక్యంకలిగినదని శ్రీనెహ్రూ అన్నారు.

ప్రపంచం యావత్తూ ఈ సమస్యపై ఇండియా వైఖరిలోని లోతును గుర్తించగలదని అయినా పెద్ద పెద్ద ప్రదర్శనలు అస్వదేశస్థుల తప్పుదారిబడిప్రకటనలకు దుర్వినియోగానికి మారుగాను విముక్త ప్రజల అక్రమపర్యవసానము దూస్తాయని ఆయనన్నారు ఇది సత్యాగ్రహం కాదు- దురదృష్టవశాత్తూ యిది పోర్చుగీసు పాలనకువ్యతిరేకంగా తమప్రాణాలను అర్పించిన శాంతియుత సత్యాగ్రహుల త్యాగానికి వ్యతిరేకమైనది.

బ్రిటిష్, ఫ్రెంచి, పోర్చుగీసువలన రాజ్యాల విధానాన్ని ప్రస్తావించి శ్రీ నెహ్రూ యిలా అన్నారు: "భారత దేశ పూర్వ చరిత్రలో అనేకదండయాత్రలు, ఒడిదుడుకులు సంభవించినవి. కాని ఎల్లప్పుడూ ఇండియాలో రాజ్యరికంవుంటూనేవచ్చింది. బ్రిటిష్, ఫ్రెంచి, పోర్చుగీసు స్థావరాలు ఇండియాలో నెలకొల్పబడినతరువాతనే ఇండియా వ్యవహారాలు విదేశాలచే నిర్వహింపబడ్డాయి. ఈ పలనతత్వంఇండియా యితరులపై ఆధారపడేటట్లు చేసింది.

"బ్రిటిషువారు ఆధిక్యులైనారు. ఫ్రెంచి,పోర్చుగీసుస్థావరాలు చిన్నవై పోయినవి.

"జాతీయ ఉద్యమాల అంతిమాశయం విదేశపాలనను తొలగించడం. ఇండియాలో నేడున్న విదేశపాలన ఒక పోర్చుగీసు స్థావరాలకు సంబంధించినదే. పోర్చుగీసువారు దూరంనుండి యిక్కడ రాజ్యాధికారం చెరపుకున్నారు. ఇది జాతీయత, దేశీకాలపరిధికి విరుద్ధం" అని శ్రీ నెహ్రూ అన్నారు.

గోవా సమస్య అనేక సంవత్సరాలుగా వున్న దుష్టవిధాన కొన్ని సంఘటనలు జరగడాన్ని ప్రస్తావించి అతడున మన సున్నల్ని కలతపరిచినవని, ఈ కలత పరిస్థితిలో సరియైన నిర్ణయం తీసుకొనడం సాధ్యంకాదని శ్రీనెహ్రూ అన్నారు. అందువలన ప్రశాంతంగా దానిలో యిమిడివున్న అన్ని అంశాలను గమనించి ఈసమస్యను తీవ్రంగా ఆలోచించాలన్నారు.

"నుండుగా మనం గోవా స్వాతంత్ర్య సమరంలో అనుసరించినదానిని మీరు లక్ష్యపెట్టాలి. ఈయుత్తరీకరణలో గోవన్లు, భారతీయులుకూడా ఉన్నారు.

"ఈ సందర్భంలో మన ప్రజలు ఎక్కువగా దలిపిపోవడం సహజమే. అయినా మన సోదరీ సోదరులనేకులు గొప్ప త్యాగాన్ని చూపినందులకుగర్వపడాలి కూడా. కేవలం జ్ఞాపకపట్ల విచారం ప్రకటించడం గాకమనల పైవిధంగా గర్వపడటం ఉత్కృష్టమైనది" అని శ్రీనెహ్రూఅన్నారు

జాతీయపతాకానికి అగౌరవం

ప్రధానినెహ్రూ జాతీయపతాకాన్ని అగౌరవపరచడం దేశానికిగొప్ప దోషం చేయడమని అన్నారు- బీహార్‌లోవిద్యార్థులు జాతీయపతాకాన్ని అగౌరవపరచడాన్ని ప్రస్తావించి వివిధ దేశాలు జాతీయపతాకాన్ని అలాదేనిపుంటే అంతర్జాతీయఉద్రిక్తత కలిగిస్తుందేమని, అపతాకగౌరవాన్ని కాపాడడానికే భారతనారి సుభద్రాసాగర్‌తోసహా అనేకులు గోవాలో కష్టకష్టాలుకనురియైన విషయం చేర్కొన్నారు-

శ్రీ నెహ్రూలక్నోకు రాక

లక్నో, ఆగస్టు 21 నిశాపూర్‌లో రాష్ట్రకాంగ్రెసు సమావేశంలో పాల్గొని ప్రధానినెహ్రూ నేటి సాయంత్రం యిక్కడకు వచ్చారు-

విదేశీపాలన అంతమొందాలి

ఇదేగోవావిషయమై నిజమైన సమస్యఅనికృష్ణమీనన్

న్యూఢిల్లీ, ఆగస్టు 21

శ్రీ వి-కె- కృష్ణమీనన్ నేటిసాయంత్రం యిక్కడమాట్లాడుచు గోవాలోని ముఖ్యసమస్య విదేశీపాలనంతిదాన్ని విముక్తంచేయడమే, అయితే ఆయనదేశాలకువెళ్ళి ఈవిషయమై ఇండియా వైఖరిని సమర్థిస్తారాఅనడగడం తనవలనకాదు, కొంతకాలంనేటి దూడటమే ఉందిదని ఆయనన్నారు-

లఘుపరిశ్రమల అభివృద్ధికి రాష్ట్రాలకుసహాయం

హయిద్రాబాదుకు రు.474 వేల అప్పు, రు. 68 వేలగ్రాంటు

న్యూఢిల్లీ, ఆగస్టు 21

లఘుపరిశ్రమల అభివృద్ధికి భారత ప్రభుత్వంతరిగి బీహార్, హైదరాబాద్, మధ్య భారత్, మిసోర్, బొంబాయి, పెప్సు, రాజస్థాన్ రాష్ట్రాలకుమొత్తం రు. 13 లక్షలవరకుగ్రాంటులు అప్పులు మంజూరుచేసింది.

హైదరాబాద్‌కు రు. 4,74,120 లకు రెండుఅప్పులు, రు. 68,412 లకు మూడుగ్రాంటులు లభిస్తాయి అందు గ్రాంటులోని రు 27,280 అప్పులోని రు 2,59,080 నాలుగు మోడల్ పడుపుకర్మాగారాలను విస్తారుచేయడానికి వినియోగించబడును. అప్పులో రు. 2,15,040 గ్రాంటులో రు. 8,960 నాలుగు మోడల్ కమ్మర వడ్రంగి పనులు నెలకొల్పబడును- మిగిలిన గ్రాంటులో రు. 32,172 అగ్గిపెట్టెలపరిశ్రమ శిక్షణ, ఉత్పత్తిప్రదర్శనకు వినియోగించబడును-

దక్షిణఫ్రాన్సులో కలతలు

ఒకపోలీసు, ఐదుగురు సమ్మెదారులకు గాయాలు

దక్షిణఫ్రాన్స్, ఆగస్టు 21

నేటిఉదయం ఇక్కడొక పోలీసు స్టేషనుకు ఎదురుగాజరిగిన కొట్లాటలో ఒకపోలీసు, ఐదుగురు సమ్మెదారులు గాయపడినారు-

సాల్ట్ టార్న్ ఉక్కుకర్మాగారానికెదురైన 300 మంది సమ్మెదారులు ఫ్యాక్టరీ అధికారులు తాము అభ్యర్థించినట్లు వేతనాలు యివ్వనందున ఉద్రిక్తులై పోలీస్‌స్టేషనుముందు ప్రదర్శనలు చేశారు- వారు పోలీసులపై రాళ్ళుకువిస్టేషనుకిటికీలుపగలకొట్టారు- పోలీసు బాష్పవాయు ప్రయోగంచేసి సమ్మెదారుల్ని చెదరగొట్టారు-

పజలాలీ కమీషన్ నివేదిక వారం రోజులలో వెల్లడి?

మరాట్వాడాను విభజించాలని సిఫారసు చేస్తుందట

హైద్రాబాద్, ఆగస్టు 21

న్యూఢిల్లీలోని అసోసియేటెడ్ వార్తాసంస్థ ప్రత్యేక విలేఖరి రాష్ట్రాల పునర్విభజన (ఫజలీ) కమీషన్ నివేదిక ఒక వారం రోజులలో ప్రకటించబడునని వ్రాస్తున్నాడు.

ఈ నివేదిక భాషారాష్ట్రాల్ని తీవ్రంగా వాంఛించేవారిని, వ్యతిరేకించేవారిని కూడ కలతపెట్టేదిగా వుంటుందని ఆ విలేఖరి వ్రాస్తున్నాడు.

హయిదరాబాదురాష్ట్ర విభజనను సూచించినా అంకలి మరాట్వాడా భాగాన్ని రెండుగా విభజించి ఒక భాగాన్ని బొంబాయిలోనూ, మరో భాగాన్ని విదర్భలోనూ చేర్చాలని కమీషన్ సిఫార్సు చేస్తున్నట్లు తెలుస్తున్నది. దీనిబట్టి సంయుక్త మహారాష్ట్రం ఏర్పడకపోగా మరాట్వాడా కూడ చీలక అయ్యే ప్రమాదము వచ్చింది. మరాట్వాడాలోని ఔరంగాబాద్, లీడ్, ఉస్మానాబాదు జిల్లాలు బొంబాయి రాష్ట్రంలోనూ, మిగిలిన నాందేడు, పర్భని జిల్లాలు విదర్భలోనూ చేర్చబడుతాయట.

బొంబాయి రాష్ట్రంలో కచ్, సౌరాష్ట్ర, గుజరాత్, బొంబాయి మహారాష్ట్ర, మూడు మరాట్వాడా జిల్లాలుంటాయి. కాని కర్నాటక జిల్లాలు తేడు చేయబడుతాయట.

బొంబాయి, గుజరాత్‌లలోని పారిశ్రామిక వేత్తలు తమ వాంఛితాలను కమీషన్ నెరవేర్చుకొన్నారని సౌరాష్ట్ర, మహారాష్ట్ర, హయిదరాబాదు ప్రజలు ఢిల్లీలో అసంతృప్తి ప్రకటించారు. భాష, సంస్కృతి, పారిశ్రామిక అభివృద్ధి మున్నగు ఏ అంశాలు వేటి ప్రాతిపదికగానూ కూడ లేని ఈ రాష్ట్రాల ఏర్పాటును మరాట్వాడా ప్రజలు ఆశ్చర్యాన్ని ప్రకటిస్తున్నారు. కమీషన్ తమకు అప్పగించిన బాధ్యతలను మీరి సిఫార్సులుచేసిందని భావించబడుతున్నది.

కమీషన్ సిఫార్సులకు వ్యతిరేకత తీవ్రంగా వుండగలదని, హైదరాబాదు ప్రజలు కలిసివుండడానికి నిర్ణయించుకొంటే తప్పింది రాష్ట్రం ఛిన్నాభిన్నం కావడం తప్పదని తెలుపబడుతున్నది. (ఎ. ఎ. ఎస్.)

సికింద్రాబాద్‌లో గుట్టపు పందెములు

సెప్టెంబరు 1 న వాయిదా

ఆగస్టు 25 నుండి ప్రారంభంకావలసియున్న సికింద్రాబాదు గుర్రపు పందెములు సెప్టెంబరు 1 న వాయిదా వేయబడినట్లు రేస్‌క్లబ్ కార్యదర్శి శ్రీ అబ్దుల్‌రహమాన్ ప్రకటించాడు. సెప్టెంబరు 1 న రేసీ కండవసాలీ రేసులు రద్దుచేయబడినవి.

మొదటిరోజు పందెములు వాయిదా పడటం, రెండవరోజు పందెములురద్దు చేయబడడాన్ని కారణాలు వివరిస్తూ కేవలం 15 గుర్రములే ప్రస్తుతంయిక్కడకు చేరనందున,రవాణాయిబ్బందులవలన ఎక్కువ గుర్రాలు చేరలేదని అబ్దుల్ రహమాన్ అన్నాడు.

సికింద్రాబాద్ రేస్‌క్లబ్ ఆగస్టు 25 నుండిసెప్టెంబర్ 25 వరకు 8సార్లు పందెములు జరుపునని ముందు ప్రకటించింది. ఒకటి రద్దుకావడంవలన సెప్టెంబరు 25 తరువాత కూడా యిరు కొనసాగించబడవచ్చు (యు.పి.ఐ)

తుంగభద్ర దిగువ కాలువకు గండ్లు

ఆలూరువద్ద అనేకచోట్లపడిన వైనం

కర్నూలు, ఆగస్టు 21

తుంగభద్ర దిగువకాలువకు అధిక వర్షాలకు గాను యిక్కడకు 70 మైళ్ళ దూరంలోగల ఆలూరువద్ద అనేకచోట్ల గండ్లుపడినవి.

చిన్నకాలువలు పొర్లి చేలనుముంచి చేయడంవలన తుంగభద్ర దిగువకాలువలోనికి నీరుచేరకుండా ప్రధాన కాలువలోనికి నీరుచేరకుండా నిలుపుచేయబడింది. పదిరోజులలో గండ్లు మరమ్మతు చేయబడగలవు.

కర్నూలులోనే నేటి ఉదయం వరకు గత 24 గంటలలో 5 అంగుళాల వర్షంపడింది.

భరిలింగా ప్రకాశంనగర్ సహకార మరియు మాజీదన నగర్ పోస్టలుగృహనిర్మాణ కాలనీలు రెండూ చాలా వరకు మునిగిపోయినవి.

పట్టణంచుట్టూ గల తుంగభద్ర, తుంగ్రీనదులు యింకనూ వరదలలో వున్నాయి. (యు పి ఐ)

చాంగ్ కైషేక్ ఆంతరంగికఉద్యోగి

రక్షణశాఖ ఉపమంత్రి హువాంగ్‌చెన్ నియామకం

తైపె, ఆగస్టు 21

జాతీయచైనా (ఫార్మోసా) అధ్యక్షుడు చాంగ్‌కైషేక్ నేడు జాతీయ రక్షణ ఉపమంత్రి జనరల్ హువాంగ్ చెన్ చియును తనఅంతరంగిక ఉద్యోగుల అధికారిగానియమించుకొన్నారు.

ఇంతకుముందు ఆయనచీనా లో వుంటున్న వకలిచెన్ కమ్యూనిస్టు గూఢచారులతో సంబంధాలు పెట్టుకొన్నట్లు అభియోగం జరిగినప్పటికీ ఆయన తాత్కాలికంగా ఇప్పుడువున్న ఉద్యోగం జరిగింది.

నన్ను అరెస్టుచేయకపోతే తెలుస్తున్నది. కాని అక్కడ కలవారికి ప్రయత్నాలు విఫలమయినవి

గోవా లోపల పరాకష్ఠ సందుకొన్న ఉద్యమం

విమోచనానికై భారతీయులకు తీసిపోని విధంగా గోవన్ల సమరం

పావ తవాడి, ఆగస్టు 21

ఆగస్టు 15 న జరిగిన మూక సత్యాగ్రహ సందర్భంలో గోవాలోని ప్రజలు భారత దేశంలోని తమ సోదరులు పడిన యిబ్బందులకు ఏ విధంగానూ తీసిపోని కష్టనష్టాలకు గురిఅయినారు- గోవాలో స్వతంత్ర పత్రికలు లేనందున వారి సత్యాగ్రహవార్తలు ప్రచురించబడలేదు- కాని భారతీయులమని, గోవా భారతదేశములో అంతర్భాగమని తమ మనస్సులోని మాటను వెలిబుచ్చిన గోవన్లు పోర్చుగీసు అమానుష చర్యలకు గురిఅయినారు.అక్కడ వాలకుంది కాల్చి చంపబడ్డారు- మరికొందరు తీవ్రంగా గాయపరచబడినారు-గూండాలను దేశభక్తులపై విడిచారు. స్త్రీలనుకూడ వారు నానా హింసలూ పెట్టారు- ఇక్కడకు చేరిన వార్తల ప్రకారం అక్కడ విస్తృతమైన ప్రదర్శనలు, ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలూ జరిగినవి.

పోండ జిల్లాపద్ద కృష్ణసాంబమెట్టి అనేవాడు తాను స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఎగురవేసిన పతాకాన్ని దించడానికి నిరాకరించిన కారణంగా కాల్చిచంపబడినాడు- అక్కడ పోలీసులు పతాకాన్ని లాగివేశారు- పెట్టి క్రిందపడి ప్రాణాన్ని కోల్పోకుండగా చూడిక్ అనే మరోవాంటీన ముంచుకవచ్చిఆపతాకాన్ని ఎగురవేయగా అతను కూడ కాల్చిచంపాడు- తమ వాత అనేకమందిని నిర్దాక్షిణ్యంగా చేస్తూ చిన్న చిన్న జాతీయ పతాకాలను నిలిపారు వారందరిని తీవ్రంగా కొట్టి పంపించారు-జైలుతీసుకొనిపోయారు. గాయపడినవారిలో శివలింగ భోర్డుకర్ అనేవారు పరిస్థితి విషమంగా వున్నట్లు తెలుస్తున్నది-

మరుసటిరోజున కాంత్రాక్టర్, మేస్త్రీలుకలిసిపోయిన మరోబట్టు గోవన్లు మంజూరీఫలితంగా దేశాన్ని తీసి పోర్చుగీసు వ్యతిరేక నినాదాలు చేస్తూ "క్రాంతి" కరపత్రాలనుపంచి పెట్టారని తెలుస్తున్నది- వారినిపోర్చుగీసుపోలీసులు వెంటనే చుట్టుముట్టి తీవ్రంగా కొట్టారు- దినాకర్ నగున్, వైంగాంకర్ లక్ష్మణ్ గాయపడి అనేకులు పుడు సత్యాగ్రహులు తీవ్రంగా గాయపడినారు-

ప్రదర్శకులు, వారిసానుభూతిపరుల ఇండ్లను కరపత్రాలవారక శోధించి గావదెనలంలోని అనేకమందినివిమోచనోద్యమ సాహిత్యాన్ని కలిగివున్నందున అరెస్టుచేశారు.

కార్డెక్ ప్రాంతంలోని ఎర్రోడి వద్ద పదిమందివాలంటీర్లు పోలీస్‌స్టేషనువద్దకువెళ్ళి "క్రాంతి" కరపత్రాలు పంచిపెట్టి నినాదాలుచేశారు- ఐతే వారితో కూడిన ప్రత్యేకపోలీసులు వెంటనే వారినిఅరెస్టుచేసి దారుణంగా హింసించారు-

గోవా సమస్యా పరిష్కారం

భారత ప్రభుత్వ విధానం యితరులకు మార్గదర్శకం

సిరాపూర్, ఆగస్టు 21 యు పి ముఖ్యమంత్రి డా॥ సంపూర్ణానంద్ రాష్ట్రకాంగ్రెసు కమిటీ సమావేశంలో మాటాడుతూ గోవాసమస్యా పరిష్కారానికి భారత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం తమ వినాశాలు ఎదుర్కొనాలనికి పైకి వ్యక్తపరచ్చ ప్రోత్సహించబడినా శాంతియుత రాయబారాల ద్వారా ఎట్టి పరిష్కారం వచ్చునో యితర దేశాలన్నిటికి మార్గదర్శిగా వుంటుందన్నారు

భారతప్రభుత్వ విదేశాంగ విధానాన్ని బలపరుస్తూ పోర్చుగీసు కిరాతకుల అమానుష చర్యలకు బలియైన మృతవీరులకు జోహార్లు అర్పిస్తూకమిటీ తీర్మానాలు చేసింది భారతదేశం స్వాతంత్ర్యాన్ని సాధించినప్పే శాంతియుతంగా గోవాను విముక్తం చేయగలదనే విశ్వాసాన్ని కమిటీ వెలిబుచ్చినది.

శ్రీ ఈశ్వర్‌లాల్ దేశాయ్

దామన్ సరిహద్దు, ఆగస్టు 21

పోర్చుగీసువారిచే విడుదలకు నేడు దామన్ నుండి వచ్చిన శ్రీ దిలీప్ పటేల్ విలేఖరులతో మాట్లాడుచు దామన్‌లో సత్యాగ్రహం చేసిన జట్టుకు నాయకత్వం వహించిన శ్రీ ఈశ్వర్‌లాల్ దేశాయ్ పంజింకు గొని పోబడినారని, మిగిలిన నలుగురు సత్యాగ్రహులు దామన్ జైలులోనే ఉంచబడినారని వెల్లడి చేశారు. వారు త్వరలో విడుదల చేయబడవచ్చునన్నారు

గాయపడిన శ్రీ అమృతలాల్ బ్యాన్ కోలుకొంటున్నారని శ్రీ పటేల్ అన్నారు. శ్రీ దేశాయ్‌కు బలమైన లాఠీ దెబ్బలు తగిలినవని తరువాత ఆయన యితర సత్యాగ్రహుల నుండి వేరుచేయబడినారని శ్రీ పటేల్ అన్నారు తనను సరిహద్దుకు తీసుకొనివస్తూ కాల్చివేస్తామని పోర్చుగీసు పోలీసులు బెదిరించారని, సరిహద్దు దాటిపోవలసిందని హెచ్చరించారని ఆయనన్నారు

కనిపించని సత్యాగ్రహి

సూరత్, ఆగస్టు 21 ఆగస్టు15 న దామన్‌లో సత్యాగ్రహం చేసిన శ్రీ సకర్‌లాల్ మోహన్‌లాల్ అప్పటి నుండి కనిపించడం లేదు అతడు ఎక్కడ ఉన్నదీ ఎట్టి ఆచూకీ తెలియడం లేదు.

సత్యాగ్రహుల తిరిగి రాక

న్యూఢిల్లీ, ఆగస్టు 21 ఆగస్టు15 న గోవాలో సత్యాగ్రహం చేసిన ఢిల్లీ, కాన్పూరు, మీరటు సత్యాగ్రహులు తమతో పాటు మరణించిన ఇరువురు సత్యాగ్రహుల శవాలను బూడిదతో పాటు యిక్కడకు తిరిగి వచ్చారు. వారికి ఢిల్లీ స్టేషనులో 10 వేల మంది ప్రజలు అన్నిపార్టీల పతాకాలతో స్వాగతమిచ్చారు.

సాధు, సన్యాసులకు విజ్ఞప్తి

గోరఖ్‌పూర్, ఆగస్టు 21 అఖిల భారతీ అవధూత యోగి మహాసభ అధ్యక్షుడు, యు పి. హిందూమహాసభ అధ్యక్షుడు అయిన మహంతదిగ్విజయనాథ్ ఒక ప్రకటనచేస్తూ గోవా విమోచనానికై ప్రాణాన్ని అర్పించిన సాధు రామగిరి మార్గాన్ని అనుసరించవలసిందిగా సాధువులు, సన్యాసులు అందరికీ విజ్ఞప్తి చేశారు.

సిల్వహార్‌లో హర్తాళ్

సిల్వహార్, ఆగస్టు 21 శాంతియుత సత్యాగ్రహులపై కాల్పులు జరిపిన పోర్చుగీసు కిరాతకుల చర్యను నిరసిస్తూ నిన్న యిక్కడ సంపూర్ణ హర్తాళ్ జరిగింది. పాఠశాలలు, కళాశాలలు, కోర్టులు,సినిమాలు అన్నీ మూసివేయబడినవి చేపల మార్కెట్ కూడ తెరవబడలేదు.

రైల్వేలైనులో ఇంజన్ ముందు

విద్యార్థులు తడికలను పికెటింగ్ జరపడంవలన రైల్వే స్టేషనును విడిచి పోలీసు పోయినవి. దీనిపై పోలీసులు బాష్పవాయు ప్రయోగం, లాఠీచార్జి జరిపారు నలుగురు గాయపడ్డారు

ఇండోర్‌కు సత్యాగ్రహుల తిరిగి రాక

ఇండోర్, ఆగస్టు 21 పోరాజ్యంలోని 6 మంది సత్యాగ్రహులు యిప్పుడు యిక్కడకు తిరిగి వచ్చారు. మరణించిన బాబూలాల్ అస్థికలను వారు తెచ్చారు. ఈ అస్థికలను త్రివర్ణ పతాకంలో చుట్టి ఊరేగించారు. అనేకమంది పూలు అనికి జోహార్లు అర్పించారు.

విడుదలకు పోర్చుగీసు షరతు

యూనా, ఆగస్టు 21 గుజరాత్ పి-ఎస్ పి- నాయకుడు శ్రీఖుష్వాల్ మెహతాను శనివారం పోర్చుగీసు ప్రభుత్వం విడిచిపెట్టింది. ఆయన తమ అధికారులు తిరిగి సరిహద్దు దాటిరావని హామీ యిస్తే విడుదల చేస్తామని షరతు పెట్టారు కాని పోర్చుగీసువారు భారత గడ్డను విడచి పోనంతకాలం వారిపై అహింసాత్మకమైన సమరం జరుగుతూనే వుంటుందనిచెప్పి ఆయన దానికి నిరాకరించారు శ్రీ మెహతాను, యితర జట్టులలోని మరి యిరువురు నాయకుల్ని డయ్యూ ఫోర్టుగా విచారించినతరువాత గోవాకు తీసుకొని వెళ్ళారని తెలుస్తున్నది.

మరిద్దరు సత్యాగ్రహుల విడుదల

ఇండో-డయ్యూ సరిహద్దులలో అహ్మద్‌పూర్ వద్ద పోర్చుగీసువారు మరిద్దరు సత్యాగ్రహుల్ని నేడు విడుదల చేశారు పోలీసుల లారీదెబ్బలకు తమకు తీవ్రమైన గాయాలు తగలగా డయ్యూ అధికారులు తప్పనిసరిగా తమను ఆసుపత్రిలో చేర్చి చికిత్స చేయించవలసిరావడం వలన విడుదల ఆలస్యమైనదని వారన్నారు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో వున్నప్పుడు కూడ పోర్చుగీసు పోలీసులు తరుచు వచ్చి హింసించి వెళ్ళేవారని వారు వెల్లడించారు.

డయ్యూ జైళ్ళలో యిప్పుడు నలుగురు సత్యాగ్రహులున్నారు. భారత సత్యాగ్రహులతో సహకరించిన స్థానిక పోలీసుల్ని డయ్యూ ప్రభుత్వం హింసించినట్లు తాము గమనించామని వారన్నారు

అధికారులు తిరిగి సరిహద్దు దాటి రావని హామీ యిస్తే విడుదల చేస్తామని పోర్చుగీసు వారు

నిశాపూర్, ఆగస్టు 21

కమీషన్ తమకు తగిన అప్పగింపబడిన బాధ్యతలను మీరి సిఫార్సులుచేసిందని భావించబడుతున్నది.

కమీషన్ సిఫార్సులకు వ్యతిరేకత తీవ్రంగా వుండగలదని, హైదరాబాదు ప్రజలు కలిసివుండడానికి నిర్ణయించుకొంటే తప్పింది రాష్ట్రం ఛిన్నాభిన్నం కావడం తప్పదని తెలుపబడుతున్నది. (ఎ. ఎ. ఎస్.)

నూతన సూక్ష్మదర్శిని

హైదరాబాద్, ఆగస్టు 20

కాలిఫోర్నియా సాంకేతిక కళాశాల, పాయోనా కళాశాల శాస్త్రవేత్తలు అతి సూక్ష్మ క్రిములను, ప్రోటీన్ రేణువులను పరిశీలించడానికి వీలయిన ఒక కొత్త సూక్ష్మ దర్శిని యంత్రాన్ని కనిపెట్టారు. గ్యాస్‌తో నింపబడిన ఒక ఎక్స్‌రేగొట్టాన్ని, పూర్తి ప్రకాశవంతం కనిపించే ఒక కెమేరాను కలిపి ఈ యంత్రాన్ని తయారుచేశారు. దీనితో వైద్యశాస్త్రంలో అతి ముఖ్యమైనవిగా భావించబడుతున్న అతి సూక్ష్మ పదార్థాల ప్రమాణాలను ఆకారాలను చూడవచ్చు. ఈ యంత్రంవలన చాలా ఉపయోగాలున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఎలాగంటే, శరీర సూక్ష్మ దర్శినితో చూస్తే అతి చిన్న విషక్రిములు, ప్రోటీన్ రేణువులు కనిపించవు అవి అంతచిన్నవి. కానీ, ఎంట్రాన్స సూక్ష్మదర్శినితో చూస్తే వాటి స్వరూపం మారిపోతుంది ఈ కొత్తయంత్రముతో అటువంటి చిక్కులు లేవు

ఆస్ట్రేలియాలో టాగూర్ వర్ధంత్యుత్సవం

బ్యూనోస్‌ఐర్స్, ఆగస్టు 20

అర్జంటైనాకు చెందిన భారత మిత్రమండలి వారు ఆగస్టు 11వ తేదీన రవీంద్రనాథ్ టాగూర్ వర్ధంత్యుత్సవాన్ని జరపడానికి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేశారు. బ్యూనోస్‌ఐర్స్ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ జె. బాటిస్టా సెస్సా టాగూరు జీవిత చరిత్రను గురించి ఉపన్యసించారు 1924 లో రవీంద్రనాథ్ టాగూర్ యిక్కడ వున్నప్పుడు ప్రొఫెసర్ బాటిస్టా సెస్సా కవీంద్రునితో పరిచయముఏర్పడింది

కీర్తిశేషుడు బాలారియల్ రచించిన టాగూరుచిత్రాన్ని స్పానిష్ భాషలో ప్రచురించబడిన పది టాగూరు గ్రంథాలను విశ్వభారతి విశ్వవిద్యాలయానికి బహుమతిగా పంపవలసినదిగా కోరుతూ ఆ మండలి అధ్యక్షుడు అర్జెంటైనాలోని భారతీయ దూత్యవతినిధికి సమర్పించారు. తర్వాత టాగూరుజీవితచరిత్రలను వివరించే వార్తా చిత్రాలు ప్రదర్శించబడ్డాయి. మొత్తం 300 మంది ఆ సమావేశానికి వచ్చారు.

(యు. పి. ఐ)

సబర్బన్ రైలు స్టేషన్‌లలో పోలీసు సిబ్బంది

హైదరాబాద్, ఆగస్టు21

ఉస్మానియా విశ్వ విద్యాలయ విద్యార్థులలో కొందరు సబర్బన్‌రైళ్ళను ఆటంకాయించగలరని వదంతులు వ్యాపించడంవలన కాచిగూడా-సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లమధ్యగల అన్ని పోలీసుస్టేషన్‌లలో నిన్న అదనపు పోలీసులు ఉంచబడినారు.

రైల్వేవర్కర్లు మరియు విద్యార్థులమధ్య జిన్నాబాలు రేగి కొట్లాట జరిగిందటం, ఈసందర్భములో రైళ్ళు అడ్డగింపబడవన్న వదంతి వ్యాపించినది. ఎలాంటి సంఘటనలు జరుగక రైళ్ళు రాకపోకలు ప్రశాంతముగా జరిగినవి.

బీదర్, ఉస్మానాబాద్ సత్యాగ్రహులు

సావంత్‌వాడి ఆగస్టు 20

సోషలిస్టు నాయకులు వి. ఆర్. షేట్కార్ (బీదర్), కె. జి. ఫాటక్ [ఉస్మానాబాద్]ల నాయకత్వంలో 50 మంది సత్యాగ్రహులు బెల్గాంమండి 75 మైళ్ళ దూరం నడచి సావంత్‌వాడి చేరారు.

సావంతవాడిలో ఈనసత్యాగ్రహులు సమావేశమై సత్యాగ్రహులపై పోర్చుగీసు సైనికుల అమానుషకృత్యాన్ని ఖండిస్తూ ఒక తీర్మానం చేశారు. పోర్చుగీసువారిపై తమ చర్య గైకొనాలని వారు ప్రధానమంత్రిని కోరారు. సత్యాగ్రహులు త్వరలో గోవాలో ప్రవేశించబోతున్నారు.



హోటల్ వర్కర్ల ఇబ్బందులు

ప్రభుత్వం పరిశీలించాలని విన్నపం

హైదరాబాద్, ఆగస్టు 20

షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్సు ఆక్టుకు అనుసరించి ఎనిమిదిగంటలు మాత్రమే పనిచేసుకొనవలసినన్నా హోటల్ యజమానులు పనివారలపై పనిభారాల ఒత్తిడితెచ్చి పెదరించి 12 గంటలు పనిచేసుకొంటున్నారని జీతం కొంకకికి ఇరువదిరూపాయలుమాత్రమే ఉన్నదని ఎక్కువచేయుమని కోరినందీకి వేధిస్తామని బెదరిస్తున్నారని హోటల్ వర్కర్స్ ప్రతినిధి ఒకరు తెలుపుతున్నారు.

హోటల్ యజమానులు ఒకవైపున ఆహారధాన్యాలు తదితర వస్తువులధరలు ఇటీవలతగ్గినాహోటళ్ళశోభిక్రయించే పదార్థాల రేట్లు తగ్గించక అధికలాభాలనుంకూతూ వర్కర్ల పరిస్థితులపాడు చేయక పోవడంతోకాలము వారి కనీస అవసరాల పూర్తిచేసేందుకయినా సరిపోనంత కొద్దిగా ఇవ్వడం జరుగుతున్నది. ఈపరిస్థితి చాలాలోపభూయిష్టమైనది. కొన్ని హోటల్లు క్యాంటీన్‌లలో అనేలు ఇవ్వాల్సిన జీతములే వర్కర్లకు సరిగా ఇవ్వడంలేదు. హోటల్ వర్కర్స్ యూనియన్‌లో ఉన్నవారినితీసివేయడంఎక్కడాపనిలో చేర్చుకొనకపోవడం జరుగుతున్నది. మరికా హోటళ్ళకన్నా మద్రాసు హోటళ్ళలోనే వేతనాలు తక్కువగా ఉన్నాయి. ప్రభుత్వంవారు ఈవిషయాల గమనించాలని ఈవర్కర్ల ప్రతినిధి తెలుపుతున్నారు.

అసంతృప్త ప్రజాసోషలిస్టు

మద్రాసులో 27,28 ల్లో సమావేశం

హైదరాబాద్, ఆగస్టు 20

జాతీయ కార్యవర్గం చర్యకు వ్యతిరేకంది డా॥ రామమనోహర లోహియాను అలవరిచే దక్షిణాది రాష్ట్రాల సోషలిస్టులంకరూమద్రాసులోయీనెల 27,28 తేదీల్లోనసమావేశమౌతున్నారు. వీరు పార్టీని బాగుపరచడానికి చర్యలు తీసుకోవాలని కోరుతారు, తేనవక్షములో పరేషాన్‌పార్టీస్థాపిస్తారు.

ఈసమావేశానికి ఆంధ్ర,హైదరాబాద్, కుర్నూలు, మైసూరు, తిరుచిరాపల్లి రాష్ట్రాల పి.ఎస్ పి. సభ్యులు హాజరవుతారు. కాంక్లేవ్‌లో పిలాయా, గోపాలనారాయణ నర్సేనా, రామనారాయణసింగ్ మున్నగు అనంతపద్మనాభ నాయకులకు మరా అధ్యక్షుడుకంద బడ్డాయి

హైదరాబాద్‌నుండి జాదావు ఒక డజనుమంది ప్రముఖ ప్రజాసోషలిస్టులు మద్రాసుసమావేశానికి హాజరవుతారట. (యు.పి.ఐ.)

అమెరికాపై రష్యాగెలుపు

వాలీబాల్ పోటీలో

బిహోగ్, ఆగస్టు 20

నిన్న యిక్కడ అమెరికా సోషియట్ రష్యాలమధ్య జరిగిన వాలీబాల్ పోటీలో రష్యా 5-12, 15-7 15-7లతో గెలుపొందినది.

రెండు జట్టులూ ఆటలో ఒకే విధమయిన యాంత్రికాలంకు ధరించడము వలన అందులో మిశ్రవర్గమేదో క్రీడా వర్గమేదో ప్రేక్షకులు గుర్తించ లేక పోయారు. డచ్ విదేశాంగశాఖ వారు నిజ జాతీయతను రిఫరీగా ఏర్పాటు చేశారు.

పదశాలి భవన నిర్మాణం

పూర్తిచేయుటకు విరాళాలకై అభ్యర్థన

హైదరాబాద్, ఆగస్టు 20

శ్రీ యం లు లా కొండాలక్ష్మణ్ గుండుక నరసయ్య మంతులు. గంధం కనకయ్య శాస్త్రి, అవార్ విఠలరావు ప్రజలకు ప్రధానంగా పద్మశాలి వర్గానికి పద్మశాలి భవననిర్మాణ నిధికి ఉదారంగా విరాళాలిచ్చి తోడ్పడవలసి నదిగా కోరుచున్నారు.

డబ్బులేక భవననిర్మాణం నిలచిపోయినదని భవననిర్మాణాన్ని పూర్తిచేయుటకు ఉదారంగా సంఘశ్రేయోభిలాషులు తోడ్పడాలని అన్నారు.

సహకార శిక్షణ పాఠశాల

అక్టోబర్ నాలుగునుండి 6 మాసాలు నిర్వహణ

హైదరాబాద్, ఆగస్టు 21

సహకార శాఖ సహకార సంస్థలలో పనిచేయు వ్యక్తులకు శిక్షణ ఇచ్చుటకై ఒక సహకార శిక్షణ పాఠశాల తెరవబడగలదు ఇందు ప్రయోగాత్మక అభ్యర్థులుసూడా శిక్షణను పొందవచ్చును ఈ పాఠశాలలో కోఆపరేటివ్ డిప్లొమా పరీక్ష జరుగగలదు. 1955 అక్టోబర్ 4 వతేదీనుండి గన్‌ఫౌండరీలోని కేంద్ర సహకార సంస్థ కార్యాలయములో తరగతులు ప్రారంభమవుతవి.

శిక్షణకాలము మొత్తము ఆరునెలలు ఇందు నాలుగునెలలు థియరేటికల్ రెండునెలలు ప్రాక్టికల్ శిక్షణ ఉంటుంది. శిక్షణపూర్తి అయినతర్వాత పరీక్ష తీసుకొనబడుతుంది. ఇందు నెగ్గినవారికి డిప్లొమాలు ఇవ్వబడుతవి.

కాపరు అండ్ ఎకనామిక్స్ గ్రాడ్యుయేట్లకు పాఠశాలలో ప్రాధాన్యముగా ప్రవేశముంటుంది. ఇంటర్ మీడియేట్ పాస్ అయినవారుసూడా ఇందు చేరుటకు అర్హులు. అభ్యర్థులు హైదరాబాద్ రాష్ట్ర నివాసులు రాష్ట్రపతి ఏదైనా ఒక ప్రాంతీయ భాష ఎరిగి ఉన్నవారు కావాలి, పాఠశాలలో బోధన ఇంగ్లీషులో జరుగుతుంది ప్రవేశ దరఖాస్తులో చేరదలచు అభ్యర్థులు రు. 10 చెల్లించాలి అతర్వాత పరీక్ష ట్యూషన్ ఫీజు చెల్లింపవలసిన అవసరముండదు. శిక్షణకాలములో అభ్యర్థులకు రు. 40 చొప్పున స్టైపెండ్ ఇవ్వబడుతుంది.

ప్రాక్టికల్ శిక్షణలో స్కూలుమండి అభ్యర్థులకు ట్రావెలింగ్ అలవెన్సు దొరకుతుంది. జిల్లాలమండి వచ్చు అభ్యర్థులకు స్కూలుహాస్టలులో ఉచిత లాడ్జింగ్ సౌకర్యముంటుంది. బోర్డింగ్ ఏర్పాట్లు అభ్యర్థులే చూచుకోవాలి, పాఠశాల వైద్యుడుండి వంటచేయువారు సమకూర్చబడుతారు. అప్లికేషన్ ఫారములను కొడగాల కొరటిపొట్టన స్కూలుమండి పొందాలి. దరఖాస్తులు 1955 సెప్టెంబర్ 15 లోగా ప్రిన్సిపాల్‌కు చేరాలి. సెప్టెంబర్ 29,30 తేదీలలో జరిగేఇంటర్వ్యూలో దరఖాస్తుదారులు హాజరుకావాలి ఈ సందర్భంలో అయ్యేఖర్చులవారే భరించుకోవాలి. ఇంటర్వ్యూ కాగానే సెలక్షనుజాబితా వారికి తెలియజేయబడుతుంది.

ఇంకా వివరములు కావలసినవారు గన్‌ఫౌండరీ [నిజాంకళాశాలవద్దగల] కేంద్ర సహకార సంస్థలోని సహకార శిక్షణ పాఠశాల ప్రిన్సిపాల్‌నుండి గ్రహించవచ్చును.

కర్నూలు వార్తలు

తుంగభద్ర బోర్డుసమావేశం

కర్నూలు, ఆగస్టు 20

తుంగభద్ర బోర్డు ఆగస్టు 25 నుండి 3 రోజులపాటు కర్నూలులో సమావేశమవుతుంది

మునిసిపల్ కౌన్సిళ్ళఎన్నికలు: ఆంధ్రరాష్ట్రములో మునిసిపల్ కౌన్సిళ్ళ ఎన్నికలు డిసెంబర్ మాసాంతములో పూర్తవుతవని.

నందికొండ ప్రాజెక్టుపై ఉభయ ప్రభుత్వాల చర్చలు

రు. 122 కోట్లనందికొండ (నాగార్జున సాగర్) ప్రాజెక్టు అభివృద్ధిని గురించి చర్చించడానికి ఆంధ్ర హైదరాబాద్ ప్రభుత్వాల ప్రతినిధులు వచ్చేనెలలో హైదరాబాదులో సమావేశమవుతారు.

ప్రాజెక్టు నిర్వాహకుడు, చీఫ్ ఇంజనీర్‌ల నియామకం విషయమై హైదరాబాద్ ప్రభుత్వ అభిప్రాయాలు ఆంధ్ర ప్రభుత్వానికి తెలుపబడలేదు. త్వరలో హైదరాబాదు ప్రభుత్వఅభిప్రాయం ప్రకటించబడుతుంది. వైశ్యైనైను పర్యాటక, రైలురోడ్డు బ్రిడ్జినిర్మాణం (60 లక్షల ఖర్చుతో) ఉద్యోగుల కు ఇండ్లనిర్మాణం అనే మూడు పనులకు అధిక ప్రాధాన్యత యివ్వబడుతుంది.

బన్సీలాల్‌పేట [సికింద్రాబాద్ వద్ద ఆగస్టు 28వతేదీ సాయంత్రము రాష్ట్రఅసెంబ్లీ స్పీకర్ శ్రీ కాశీనాథరావు వైద్య (వెదురుపుల్లల) అగ్గిపెట్టెల ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవము జరుపుతారు.

ఇటీవల హైదరాబాదులో జరిగిన జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు కార్యదర్శుల సమావేశం. దీనిని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాధవన్ నాయర్ ప్రారంభించారు.

ప్రెస్ కమీషన్ నివేదికపై చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 20

శ్రీ గురుపాద స్వామి [పి.ఎస్.పి-మైసూరు) లోకసభలో ప్రెస్‌కమిషన్ నివేదికపై మాట్లాడుచు పత్రికలను కొట్టుబడిదారులే ఎక్కువగా కంట్రోలుచేస్తుండటంవలన వేరుస్వతంత్ర పత్రికలు, బాధ్యతాయుతమైన జాతీయ పత్రికలు కొరవడి నాయన్నారు.

కొన్ని పురోగామి దేశాలలో ఎవరికీ ఒక పత్రికకంటే ఎక్కువవుండదు. ఇండియాలో గొలుసు పత్రికలను ప్రభుత్వం నిరోధించాలి.

భాగ్వత్ ఆజాద్ డా॥ నక్షత్రనారాయణసిన్హా, సారంగధర దాస్‌లుకూడ ప్రసంగించిన తరువాత ప్రెస్‌కమీషన్ సభ్యులలో ఒకరైన శ్రీ జి ఎస్.సింగ్ (కాం-యు.పి.) మాట్లాడుచు మొత్తం సర్క్యులేషన్‌లో సగానికిపైగా ఒక అరడజనుమంది, కంట్రోలు చేస్తుంటే పట్టాలు ఎంత స్వేచ్ఛనిచ్చినా పత్రికలు స్వతంత్రంగా వుండలేవన్నారు.

పి.టి.ఐ. డైరెక్టర్లలో ఒకరు నెలకు రు. 3 చేల జీతం తీసుకొంటూ తన స్వంతపత్రికలో సంపాదకునికి నెలకు రు. 250 మాత్రమే జీతమిస్తాడు మరో డైరెక్టర్ ఢిల్లీలోని తనపత్రిక సహాయ సంపాదకులకు నెలకు రు.250 మాత్రమే యిస్తాడు. వీరికైఖరి సమంజసమేనా? ప్రెస్ కమీషన్ సిఫారసుకు వెంటనే అతులు జరపాలని ప్రెస్ కౌన్సిల్‌నియామకం అవసరమనుకూడ శ్రీ సింగ్ అన్నారు.

(ప్రా॥ డి.సి శర్మ కాం-పంజాబ్) మాట్లాడుచు నివేదికపై చర్చజరపడానికి రెండు దినములు కాదు, దానిని అతులు జరుపుకూ కార్యాచరణకు పూనుకోవాలని ఆయనన్నారు.

శ్రీ హెచ్.ఎ. కౌషల్ [పి ఎస్.పి.-ఎం.పి.] ప్రసంగిస్తూ పత్రికలు ప్రభుత్వానికే ఎక్కువ ప్రచారం చేస్తున్నవని, ప్రతిపక్షాల విషయములకు తగు స్థానం యివ్వవని ఆరోపించారు.

శ్రీ కౌషల్ ప్రసంగం పూర్తికాకుండానే సభ సోమవారానికి వాయిదా వేయబడింది.

ఎస్. కె. పాటిల్ రంగూన్ ప్రయాణం

బొంబాయి, ఆగస్టు 21

బి-పి-సి-సి అధ్యక్షులు ఎస్ కె పాటిల్ ఆగస్టు 27వతేదీన రంగూన్‌కు వెళ్ళి అఖిల బర్మీస్ కాంగ్రెస్‌కు ప్రారంభోత్సవంచేయగలరు. అక్కడినుండి వీరు సైగాన్, సులయా, జకార్తా, సిలోన్ తదితర ఆగ్నేయ ఆసియా దేశాలకువెళ్ళి ఆ దేశాల విశిష్ట సమస్యల అవగాహనచేసుకోగలరు. అక్కడి భారతీయులపరిస్థితిని విచారింపగలరు. (యు-పి-ఐ)

ఏడు ఎలక్ట్రిక్ రైలు ఇంజన్లు

ద్వివిధమైన ఉపయోగం

హైదరాబాద్,ఆగస్టు 21

స్కాట్లండ్‌లోని మరియు గూడ్సు యార్డులకై పనికివచ్చు విధంఎలక్ట్రిక్ ఇంజన్లు ఒక్కటి రు. 10 లక్షల చొప్పున భారతదేశానికి సరఫరాచేయబడుతున్నవి. ఇందులో ఇప్పటివరకు ఐదు ఇంజన్లు మనదేశానికి చేరినవి. వీనిలో మూడు ఇంజన్లు అప్పుడే సర్వీసులోకి తీసుకొనబడినవి. ఇవి బొంబాయిప్రాంతంలో ట్రాన్స్‌పోర్టు శిక్షణ పొందించుటకు ఉపయోగింపబడుతున్నవి.

ఈ ఇంజన్లు స్కాట్లండ్‌లోని గ్లాస్గోనగరంలోని 92 మైళ్ళ వేగంతోను గూడ్సు బండ్లతోడ 40 మైళ్ళ వేగంతోను లాగగలవు. (ఎ-ఎన్-ఎస్)

గోవా సమస్యపై పాక్ పత్రిక వ్యాఖ్య

లాహోర్, ఆగస్టు 21

శాంతియుతులు నిరాయుధులయినసత్యాగ్రహులపై కాల్పులు జరుపడం నిస్సందేహంగా రాక్షస కృత్యం. పోర్చుగీసువారు ఈచర్యలను ప్రపంచంలోని విప్రజాస్వామిక దేశం బలపరచబోదు. పోర్చుగీసులు ఇట్టి తీవ్రహింసా విధానాన్ని అనుసరించడంవల్ల ఈ కేసులో వారికి తగిన పట్టు లేదని స్పష్టపడుతున్నది అని పాకిస్థాన్ ప్రముఖఉర్దూపత్రిక ఇమ్రోజ్ వ్రాసినది.

పోర్చుగీస్ పోలీసులు చేసిన కాల్పులపై వ్యాఖ్యానిస్తూ పోర్చుగీసులు నిరాయుధులయిన సత్యాగ్రహులపై కాల్పులు జరపడం తగదు ఎలన విధానానికి స్వస్తిచెప్పాలని దీనిని ఎవరూ బలపరచుటకు సిద్ధముగా లేరని పత్రిక హెచ్చరించినది. (యు. పి. ఐ.)

జెనీవా అణుశక్తి సభ

అంతిమ సమావేశంలో హోమిబాభా సలహా

జెనీవా, ఆగస్టు 21

అణుశక్తి శాంతియుత ఉపయోగాలగూర్చి జెనీవాలో జరుగనున్న అంతర్జాతీయ సభకు శ్రీనగూప్తంచేస్తూ దీని అధ్యక్షులు హోమి, జి భాభా శాస్త్రీయ సైద్ధాంతిక రహస్యాల్ననరస్కరం ప్రచుర రాజ్యాలు తెలుపుకొంటూ ఉండాలని ప్రకటించారు

శ్రీ భాభా సోవియట్ రష్యా ప్రధాని మార్షల్ బుల్గానిన్‌నుండి వచ్చిన సందేశాన్ని పదివినిపించారు. రష్యా ప్రధాని బుల్గానిన్ ఇట్టి సభలు శాంతికి ఎంతో ఉపయోగపడగలవని అంతర్జాతీయ క్లిష్టతల తగ్గించగలవని అభిప్రాయపడినారు తమ సందేశంలో.

(యు-పి-ఐ)

రక్షణ ఉత్పత్తి వ్యవస్థల పునర్నిర్మాణం

బల్దేవ్‌సింగ్ కమెటి సిఫారసుల దృష్ట్యా ప్రభుత్వం తీసుకొనబోయే చర్యలు

న్యూఢిల్లీ, ఆగస్టు 21

బల్దేవ్‌సింగ్ కమెటి రికమండేషన్లు అనుసరించి తొలిచర్యగా భారత ప్రభుత్వం రక్షణ వ్యవస్థమంత్రి మహావీర్ త్యాగి అధ్యక్షతన డిఫెన్స్ ప్రొడక్షన్ బోర్డును ఏర్పరచుటకు నిర్ణయించినది. శ్రీ త్యాగి త్వరలోనే యునైటెడ్ కింగ్‌డమ్ తదితర దేశాలకు వెళ్ళుతున్నారు. వీరు ఆదేశాలలోని రక్షణ ఉత్పత్తి వ్యవస్థల పరిశీలించి భారత దేశంలోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల పునర్నిర్మాణానికై నిపుణులనర్వీసులభ్యం కాగల అవకాశాల పరిశీలిస్తారు

కేంద్రం ఏర్పరచే ఈ బోర్డులో ఎనిమిదిమందికన్నా సభ్యులుంటారు. డిఫెన్స్ ప్రొడక్షన్ కంట్రోలర్ జనరల్ బోర్డుకు ఉపాధ్యక్షులుగాను అడ్మినిస్ట్రేటివ్ హెడ్‌గాను ఉంటారు. రక్షణ మంత్రిత్వశాఖ సహాయ కార్యదర్శి ఎన్-ఎం. కామా కంట్రోలర్ జనరల్‌గా నియమింపబడగలరు- మిగతా సభ్యులు సైన్యపు మూడు విభాగాలనుండి తీసుకొనబడుతారు-

(యు-పి-ఐ)

పోర్చుగీస్‌ల రాక్షస చర్యలు

హేమంతబోస్ వివరణ

బొంబాయి, ఆగస్టు 20

నిరాయుధులయిన సత్యాగ్రహులపై పోర్చుగీసు పోలీసులు సైనికులు స్వయముగా రాక్షస చర్యలను జరపడమే కాక ఇందు డాక్టరుశిక్షణలోఉన్న బైదీలను ఉపయోగిస్తున్నారని అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ వైస్ ప్రెసిడెంట్ హేమంత్ బోస్ తెలుపుతున్నారు-

వీరు 18 మంది ఫార్వర్డ్‌బ్లాక్ కార్యకర్తలు వాలంటీర్ల జట్టును తీసుకొని ఆగస్టు 15 గోవా లో ప్రవేశించారు- వీరు తమఅనుభవాల తెలుపుతూపోర్చుగీసువారి చర్యలు పాశ్చాత్య నాగరికతకే సిగ్గుచేటుగా ఉన్నాయన్నారు- [యు-పి-ఐ]

గోవా సహాయనిధి

హైదరాబాద్, ఆగస్టు 20

గోవా సత్యాగ్రహ ఉద్యమానికై విరాళాల ఇచ్చేవారు శ్రీఅబ్దుల్ హుసేన్ ఎం.ఎల్ ఏ, జి. గోవిందసింగ్ కన్వీనర్లకుగాని లేక రాజుచందర్ రావు నందా పూర్కర్ మార్గానిలేకనియానత్ మిలాల్ దినపత్రికల కార్యాలయాలలోగాని ఇవ్వాలని అఖిలపక్ష గోవా విముక్తికమెటీ హైదరాబాదుశాఖ వారు తెలుపుతున్నారు. ఈవిధంగా ప్రోగయే డబ్బు సత్యాగ్రహులకై వ్యయపరచబడుతుంది

[యు-పి-ఐ-]

బియ్యం ఉత్పత్తిలో శిక్షణ

కటకులో నిర్వహించవ భారత ప్రభుత్వ సంకల్పం

కొత్తఢిల్లీ, ఆగస్టు 20

సంయుక్త రాజ్యసమితి ఆహారవ్యవసాయసంస్థ మరియు భారత ప్రభుత్వం ఒరిస్సాలోని కటక్‌లో కేంద్ర బియ్యపు పరిశోధన సంస్థయందు బియ్యపు ఉత్పత్తి అంతర్జాతీయ శిక్షణ కేంద్రాన్ని నెలకొల్పుటకు ఏర్పాటు చేస్తున్నవి- ఈ కేంద్రం సెప్టెంబరులో ప్రారంభించబడి మూడునెలల పాటు జరుపబడగలదు- 1952లో కటక్‌లోఈవరకు ఇట్టికేంద్రమే నిర్వహింపబడినది.

ఈ శిక్షణ సందర్భములో బియ్యం ఉత్పత్తి సమస్యలు వివిధ దేశాలలో పెంచుట అధికం చేయుడములో సాధించబడుతున్న అభివృద్ధిగూర్చి ఒకగోష్ఠి జరుపబడగలదు.

ఈగోష్ఠిలో ముఖ్యప్రాధ్యమ దూరప్రాచ్య, ఆసియా మరియు సమీప ప్రాచ్యదేశాల ప్రతినిధులు పాల్గొనగలరు- (యు. పి ఐ)

తిరిగి సత్యాగ్రహానికి సన్నద్ధత

బొంబాయి, ఆగస్టు 21

వ్యక్తిగతంగా గోవా సత్యాగ్రహములో పాల్గొనిన నలుగురు కాంగ్రెస్ వాదులు దిలీప్‌సుప్తా కలకత్తా ప్రొఫెసర్ లాల్‌లో తరిరామ్‌లాల్‌కచ్, వి. జి. హన్సా ఇందోర్‌లు తిరిగి మరొకదళములో గోవాకు వెళ్ళగలమని ప్రకటన చేశారు. [యు పి-ఐ]

తూర్పుబెంగాల్‌లో రాజకీయఖైదీలు

ఢక్కా, ఆగస్టు 20

తూర్పు బెంగాల్ ముఖ్యమంత్రి అబూహుసేన్ సర్కార్ తన ఉత్తర్వు లేని ఏ విరాళికీయ కార్యకర్తనుప్రజా రక్షణ చట్టంకింద అరెస్టుచేయుటకు వీలులేదని ఉత్తర్వు జారీచేశారు. ఈ వారంలో 18 మంది సెక్యూరిటీఖైదీల విడుదలకు ఉత్తర్వుచేశారు.

మీకు తెలియునా?

1. యంత్ర పరికరాలలో దేశము పట్టే వృత్తిలో కర్మీకు యివ్వబడానికి బొంబాయి సమీపములో మత్స్యపరిశ్రమ శిక్షణకేంద్రం ఒకటి కొలకొల్పబడింది బొంబాయి సౌరాష్ట్ర ప్రభుత్వాలూ, కేంద్రప్రభుత్వమూ కలిసి విదేశీయ సాంకేతిక సహాయముతో ఈ కేంద్రాన్ని నెలకొల్పాయి.

2 దేశంలోని వివిధప్రాంతాలలో అంధబాల బాలికలకు 6 శరణాలయాలను గురుకుల పాఠశాలలనునెలకొల్పాలనే ప్రతిపాదనను సూచ్చి భారతప్రభుత్వము యోజిస్తున్నది.

3 నిర్లక్ష్యమయిన కొన్ని చిన్నరకం పరిశ్రమలను అభివృద్ధి చేయగలందులకై రీతరు విదేశీయ నిపుణులను నియమించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఆ పరిశ్రమలు ఇవి.- పాదరక్షలను మరమ్మతు చేయడములో ఉపయోగించే కొయ్య చట్టాలను తయారుచేయడం పాత్రసామగ్రిని తయారు చెయ్యడం, పట్టాలు బ్రాసే పరికరాలను తయారు చెయ్యడం, సైకిళ్ళు పట్టుమిషన్‌లకు రంగులు పూయటం, ఎలెక్ట్రోప్లేటింగు, తాళాలను తయారుచెయ్యడం.

4 తిరువాన్కూరు కొచ్చిన్‌లోఒక పల్లెలో నెలకొల్పబడిన నిమ్మగడ్డి పరిశోధనాలయంవారు కాడ ఎర్రగా వుండే నిమ్మగడ్డి జాతిమొక్కలూ నిత్తనాలను రైతులకు పంపకంచేస్తున్నారు. ఈ చేతిరకమయిన నిమ్మగడ్డి మొక్కలు నూనెను ఆకర్షకాల సుగంధ ద్రవ్యాలను తయారుచెయ్యడంలోఉపయోగిస్తారు.

5. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక గడువులోగా కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థవారు సాంఘిక సంక్షేమ కార్యక్రమాలను 50వేల గ్రామాలకు విస్తరింపజేయడానికి నిశ్చయించినారు.

6. దేశములో కనుపైద్యులు తగినంతలేనందువల్ల, ఆంధ్ర, ఒరిస్సా, మధ్యభారత్, తిరువాన్కూర్-కొచ్చిన్ రాష్ట్రాలలో నాలుగు కొత్త కనుపైద్య కళాశాలలను నెలకొల్పడానికి ప్లానింగ్ కమిషను నిశ్చయించింది,

7. ఈ కాలేజీల కయే పెట్టుబడి వ్యయములో మూడికి 75 వంతులు భారతప్రభుత్వమూ తక్కిన 25 వంతులు ఆయా రాష్ట్రప్రభుత్వాలూ భరిస్తాయి. ఏ రాష్ట్రప్రభుత్వమయినా తనవంతుడబ్బు కాని పెట్టలేకపోతే, కేంద్రప్రభుత్వం కావలసిన మొత్తాన్ని ఋణంగాఇవ్వవచ్చును.

8 అఖిల భారత ఖాదీ గ్రామపరిశ్రమల బోర్డువారు అంబర్ వర్కాను త్రిచేతపెట్టాలని నిశ్చయించారు ఈ వర్కాను నాలుగుకర్మాగారాలు ఉంటాయి. ఒకొక్కదానికి 90 రూపాయలు పెట్టుబడిందని అంచనా వేయబడినది.

9- దేశములో పైపు పైపు కర్మాగారాలు ఉత్పత్తిచేయడానికి రూపొందింపబడిన ఒక కార్యక్రమాన్ని భారతప్రభుత్వం ఆమోదించింది. ఈకార్యక్రమం ప్రకారం బొంబాయి కలకత్తా, మద్రాసులోని మూడుకర్మాగారాలు క్రమంగా పైపుల ఉత్పత్తిని ప్రారంభిస్తాయి. విడాదికి మొత్తం 33వేల పైపులైపర్లు తయారవుతాయి.

10. "దేశంలో ఇదివరకే పరిచయము చేయబడిన వివిధభాగాలతో సైకిళ్ళను తయారుచేయడం లేదు: ఇట్టివీ పరిశ్రమకు కావలసిన విడిభాగాలన్నీ స్వదేశములోనే తయారవుతున్నాయి

11 1955వ సంవత్సరపు ప్రథమార్ధభాగములో సిండ్రీ ఎరువుల ఫ్యాక్టరీలో 1, 54, 121 టన్నుల అమ్మోనియంనత్రేటు ఉత్పత్తి చేయబడింది. కింకటేడు ఇదే కాలములో 29,496 టన్నులు మాత్రమే ఉత్పత్తి అయింది.

12- 1955వ సంవత్సరపు ప్రథమార్ధములో దేశములో మొత్తం 21,519 పట్టుయంత్రాలు ఉత్పత్తిచేయబడ్డాయి అంటే అంతక్రితం మూడు నెలల్లోకంటే 19,152 యంత్రాలు ఎక్కువగా ఉత్పత్తి చేయబడ్డాయన్నమాట.

13. మత్స్యపరిశ్రమను యంత్రాల సహాయముతో నిర్వహించ గలందులకై స్వీడన్ నుండి సుమారు 5 లక్షల రూపాయల కిమ్మనుచేసే 49 సెమీ-డీజెల్ ఇంజన్లనుఇండియా కొన్నదని తెలిసినది.

14. 1954వ సంవత్సరములో గ్రామీణ ప్రాంతాలలో 32 మోతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు నెలకొల్పబడ్డాయి.

15. ఇండియాలో సిమెంటు 1,40,000 టన్నుల క్వినైను ఉత్పత్తి చేయబడుతోంది.

16 1954-55లో నవంబరు నుండి అక్టోబర్ వరకు మనిషిఒక్కంటికి సగటున పందదార అయితే, బెల్లంసగ్గరాలైతే, 27 58 పౌనులుఉపయోగించినట్లు అంచనా వేయబడినది.

తూర్పు ఆఫ్రికాలోని భారతీయులు

సంపూర్ణంగా ఆశదే పౌరులేనని వివరణ

బొంబాయి, ఆగస్టు 21

తూర్పుఆఫ్రికాలోని జాంజిబారు సెంట్రల్ ప్రొవిన్షియల్ జయంతిలో పర్కాదాస్ పా ఇక్కడ మాట్లాడుతూ తూర్పు ఆఫ్రికాలోని భారతీయులు ఆదేశాన్ని, దేశీయులను దోపిడీచేస్తున్నవారు కారని ఆదేశపు సంపూర్ణ పౌరులనీ, స్థానికుల మిత్రులనీ తెలిపారు

బొంబాయిప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సమర్పించిన సన్మాన పత్రానికి సమాధానమిస్తూ తూర్పుఆఫ్రికాలోనిభారతీయులు ఎదుర్కొనేసమస్యలను భారత ప్రభుత్వం సానుభూతి పూర్వకముగా పరిశీలించగలదని తాము విశ్వసిస్తున్నామని అన్నారు. 'తూర్పుఆఫ్రికానుండి భారతదేశానికి ప్రవహించే డబ్బుపై పన్ను వేయబడుతున్నదని ఇందువలన భారతదేశానికి స్వేచ్ఛగా డబ్బు ప్రవహించే అవకాశాలు తగ్గుతున్నాయని అన్నారు.

వీరు తూర్పు ఆఫ్రికాలోని భారతీయులు సంతోషంగా

మీవివాహిత జీవితము సుఖముగా

నున్నదా?

లేకున్న.....

మీరు స్వయముగా ప్రఖ్యాత డాక్టర్ చోహాన్ సలహాలను పొంది సమస్త రోగములనుండి విముక్తి పొందండి. వీరు అన్నిరకముల బలహీనతకు (నపుంసకత్వము, యింద్రియ నష్టము, నిద్రాస్థలనము, అతిమూత్రము, మరియు సమస్త క్లిష్ట వ్యాధులు మొదలగు) వాటిని గ్యారంటీగా చికిత్సచేయుదురు.

రహస్య వ్యాధులకు రహస్య చికిత్స

సమయములు ఉ॥ 8 గం॥ 1 వరకు. సా॥ 4గం॥ 9 గం॥వరకు.

కుల్‌దీప్ మెడికల్ హాల్

నాంపల్లిచమన్ సయీద్యభ్యాంగా ఎదుట హైద్రాబాద్.

నేడు 6-30, 9-30 గం॥

శ్రీ.....

యుగయుగాలనుండి భారతదేశపు గర్వచిహ్నము,

వీరు వారి చర్యలచే భారతభూమిని గొప్పదానిగాచేసిరి,

పవిత్రత వారి యొక్క రక్షణ.

ఓర్పు వారి ఆయుధము.

శారద ప్రొడక్షన్స్ వారి

"ఊంచిహవేలి"

తా॥ నిరూపరాయ్, కరణదివాన్, లలితాపవార్, భగవాన్, యశోదరకట్టు.

రాయల్ కృష్ణా మనోహర్

హైద్రాబాదు. సికింద్రాబాద్.

గిరిష్ చిత్రాలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

భరణివారి

'చక్రపాణి'

(తెలుగు)

తా, భానుమతి, నాగేశ్వర్‌రావు; సి.యస్.ఆర్; రమణారెడ్డి

దర్శకత్వము.- రామకృష్ణ

రాజేశ్వర్, సికింద్రాబాద్.

ఆల్ ఇండియా ఫిలిమ్ కార్పొరేషన్.

నేటి రాత్రి నేటి రాత్రి

అరుణ ఫిలిమ్స్ వారి

"అంత-ఇంతే"

(తెలుగు)

తారాగణం శివాజీగణేశన్, లలిత, పద్మిని, రాగిణి.

అజంతా సికింద్రాబాదు.

చమియా రిలీజ్,

జిల్లాలలో

స్వాతంత్ర్య దినోత్సవాలు

హైదరాబాద్, ఆగస్టు 21

తెలంగాణా జిల్లాల వివిధ ప్రదేశాలనుండి అందిన స్వాతంత్ర్య దినోత్సవాల వివరాలు వార్తలు:

మానుకోట

స్థానిక ప్రభుత్వోన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు 15.8.55 స్వతంత్ర దినమహోత్సవ సందర్భమున ఉదయం 5 గంటలకు ప్రభాతభేరి జరిపిరి. ఉదయము 7 గంటలకు ప్రధానోపాధ్యాయులగు శ్రీయుత ఖలీల్ రహిమాన్ గారు జండావందనము గావించిరి. 7 45 నిముషములకు పాఠశాలలో నిర్మించబోవు రెండు గదులకు శ్రీయుత కలవల గోపాలరావు వకీలు బి-వి-యల్-యల్-బి మరియు రమణారావు కాలూకా కాంగ్రెసు ప్రెసిడెంటుగార్లచే శంకుస్థాపన జరిగెను. తదుపరి శ్రీయుత యస్. రాంచంద్రారెడ్డి బి.ఏ.గారిచే బాలికలకోసం ప్రారంభోత్సవము జరిగెను.

నరిగా 8 గంటలకు జాతీయపతాకము ఎగురవేయబడెను. సాయంత్రం 3 గంటలకుండి ఆటలపోటీలు జరుపబడెను. పోటీల యనంతరము సైకిల్ ప్రదర్శనము గావింపబడెను. శ్రీయుత జి. పుల్లారెడ్డిగారి అధ్యక్షతన బహిరంగ సభ గావింపబడెను. ఇందు పలువురు మాట్లాడిరి.

ఆటలపోటీలలో గెల్చిన విద్యార్థులకు బహుమానముల నిచ్చుటగాను శ్రీయుత జన్నారెడ్డి, జనార్దనరెడ్డిగారు రూ 116 కట్టారులు విరాళమొసగిరి. ఉన్నత పాఠశాల బాలభట సంఘమునే ఆకర్షకమైన పెరైటీ ప్రదర్శనము జేయబడెను.

భువనగిరి

15 ఆగస్టు స్వతంత్ర దినోత్సవము సందర్భమున ఉదయం 6 గంటలకు కాలూకా కార్మిక యూనియన్ కార్యాలయము నుండి మిల్లు కార్మికులు ప్రభాతభేరి జరిపిరి. 8 గంటలకు తాలూకా కార్మిక కార్యాలయమునుండి జండా ఎగురవేయబడెను.

వేసవిలో హాట్స్ యూనియన్ కార్యాలయముపైన ఉ॥ 8-30 గంటలకు శ్రీ డి. లక్ష్మయ్యగారిచే జాతీయ పతాకము ఎగురవేయబడెను.

గాలేపల్లి

15వ ఆగస్టు 1955 అష్టమ స్వాతంత్ర్య దినమహోత్సవము ప్రభుత్వకేంద్ర ప్రాథమిక పాఠశాల గాలిపల్లి కాలనిరిల్ల జిల్లాకరీంనగరంలో దిగ్విజయముగా జరుపబడినది.

విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రభాతభేరి జరిపిరి. తత్పశ్చాత్ జాతీయ పతాక ఆరోహణము భక్తిపూర్వకముగ జరుపబడినది. శ్రీయుత శ్రీహరి పి.యస్.సాంగధర్‌రావు వెంకటేశ్వర్‌రావు శ్రీ వెంకటేశంగారలు స్వాతంత్ర్య దినప్రాముఖ్యంపై ఉపన్యసించిరి. ఆటలపోటీలు నూలువడికుట జరుపబడినవి. రాత్రి చాచా ప్రదర్శనములు జరుపబడెను.

నవాబుపేట

ఇక్కడ 15 8-55న భారత అష్టమ స్వాతంత్ర్య దినమహోత్సవము అతి వేడుకగా జరుపబడెను. ఉ॥ 6 గంటలకు ప్రభాతభేరి 6 గంటలకు విద్యార్థులు తదితరులతో పెద్ద ఊరేగింపు బ్యాండు వాద్యాలతో తీయబడెను. పిదప గాంధి నిలయావరణలో శ్రీ ఎస్.వెంకటయ్యగారిచే పతాకం ఎగుర వేయబడెను. గ్రామవిద్యానమితి అధ్యక్షుల అధ్వర్యములో సమావేశము జరిగెను. విద్యార్థులకు మిఠాయి తేనీరు యొసగబడెను.

ఖిలాషాపూర్

15 8 55 ఉదయం మనూరు 8 గంటలకు స్థానికహైస్కూల్ గంధాలయములో స్వాతంత్ర్య దిన సందర్భమున మంత్రోక్తముగా జండావందనం జరిగెను. శ్రీ నెల్లుట్ల కేశవరావుగారు జాతీయపతాకము ఎగురవేసిరి. గ్రామ పాఠశాల విద్యార్థులచే జాతీయగీతం పాడబడెను. శ్రీ పేర్వారం జగన్నాథంగారు "15ఆగస్టు" అనుగేయమును పాడిరి. శ్రీ బెల్లిదే వీరయ్యగారు జాతీయ పతాకమునూర్చి విపులముగా ఇతరీకరించిరి

అనంతగిరి

ఇక్కడ ఉదయం 8 గంటలకు కాలూకోరియం అనంతగిరి సైల్వే విద్యాలయ ఆవరణలో జాతీయ జండా వందనం జరుపబడింది. మధ్యాహ్నము మూడు గంటలకు స్థానిక బాలికాపాఠశాల విద్యార్థులు ఆటలపోటీలు జరిగినవి. గెలిచినవారికి గౌ॥ డాక్టర్ గారు బహుమానాలు పంచిపెట్టారు. సాయంత్రం 5 గంటలకు కాలూకోరియం ఆవరణలో గొప్ప బహిరంగసభ జరుపబడింది.

దీక్షకుంట

దీక్షకుంట తా॥ పాఠాలలో 15 ఆగస్టు 1955 స్వాతంత్ర్య దినోత్సవము అతివైభవముగా గ్రామవాసులు చేసుకొనిరి

ఈ సందర్భమున గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు శ్రీ జిలిరెడ్డి రాజమల్లారెడ్డిగారు ఖిలావరంగల్లు వాస్తవ్యులు ఈగ్రామమునందు వారికి ఉన్నటువంటి భూమిలో 20 గుంటలస్థలమును భవననిర్మాణమునకై దానము చేసిరి.

తర్వాత ఆటలలో గెలుపొందిన బాలబాలికలకు బహుమతులు యివ్వబడినవి.

ఎదులాబాద

హైదరాబాద్ జిల్లా ఎదులాబాద గ్రామములో శ్రీ శివసంక్షేమసేవాసమితి ఆధ్వర్యాన స్వాతంత్ర్య దినోత్సవము జరిగినది. గ్రామసేవిక రాంబాయమ్మ కడుశ్రద్ధతో పనిచేసిరి. సాయంకాలం శ్రీ ఈశ్వరమ్మగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగినది.

హన్మకొండ ప్రాథమిక పాఠశాల

హన్మకొండ వేయిస్తంభాల దేవాలయ ఉర్దూప్రాథమిక పాఠశాలవారు పేరెంట్సుకమిటీ అధ్యక్షుడు శ్రీ మన్ మోహన్‌సింగ్ అధ్యక్షతన స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకొన్నారు.

ఇల్లందు

పట్టణంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు అలంకరణచేశారు. 8 గంటలకు ఉదయం తాలూకా కార్యాలయముపై పతాకాన్ని తహశీల్దారుగారు ఎగురవేశారు. అనంతరం పట్టణ పురపాలకసంఘ కార్యాలయావరణలో కౌన్సిలర్ శ్రీ కస్తూరి లక్ష్మీనరసింహంగారిచే పతాకం ఎగురవేయబడినది- పురపాలక సంఘ కార్మికులకు వస్త్రములు పంచబడినవి. తదుపరి ప్రభుత్వ కార్యాలయాలన్నిటిపై పతాకాలు ఎగురవేయబడినవి.

హరిజనవాడలో శ్రీ దమ్మిలాల్ గారు పతాకాన్ని యెగురవేశారు. కాంగ్రెసు ప్రాథమిక సభ్యులకు శ్రీ దమ్మిలాల్‌గారు శ్రీ జగజీవన్ టాకీసులో టీపార్టీ ఇచ్చారు. ముఖ్యంగా హరిజనులకు ఆనాటి రాత్రి భోజనములు కూడా పెట్టారు.

15 నెంబర్ బస్తీలో హిందీ పాఠశాల ప్రారంభోత్సవంజరిగినది. పాఠశాలకు శ్రీ దమ్మిలాల్‌గారు విర్పాటు చేశారు. ఉచితంగా ప్రజలకు సినిమా కూడా చూపించబడింది.

శుభ్రపీడు

ఖమ్మంతాలూకా శుభ్రపీడు గ్రామములో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం అతివైభవముగాజరిగినది. స్థానిక మాధ్యమిక పాఠశాల బాల-బాలికల ఆటలు, గాన, వినోద ప్రదర్శనములు నక్షత్ర పోటీలు జరిగినవి ప్రత్యేకముగా బ్రాహ్మణులనుడు, పరుగుపోటీలు యెంతో ఉత్సాహంగా కొనసాగినవి. సాయంత్రము బహిరంగ సభ శ్రీ గంధ్రా నారాయణరావుగారి అధ్యక్షతన జరిగి పోటీలలో నెగ్గినవారికి బహుమతులు యివ్వబడినవి. విదలకు వస్త్రదానము చేయబడెను. గ్రామ స్థాలు శ్రీ గంధ్రా నారాయణరావు గారు ఉదారంగా విరాళములిచ్చిరి.

ఇదే సందర్భములో ఈ గ్రామమునకు రోడ్ వేసందుకు రోడ్ నిర్మాణము పని ప్రజలు దీక్షబూనిరి

ఏటూరునాగారం

శ్రీ అబ్దుల్‌రహమాన్ బంగ్లాత్ శేంజర్ గారు గ్రామములో స్వతంత్ర దినోత్సవముకోసం జాతీయపతాకము ప్రతిష్ఠాపన చేశారు. పట్టణకాంగ్రెసు పెద్దలు స్వతంత్ర దినం యొక్క ప్రాముఖ్యమును వివరించారు. స్కూలు పిల్లలకు మిఠాయి పంచబడినది.

సాయంత్రం 2 గంటలకు స్కూలు పిలలకు, పట్టణవాసులకుఆటలపోటీలు జరుపబడినవి.

సాయంత్రం 6 గంటలకు జరిగిన సభలో పట్టణ కాంగ్రెస్ ముఖ్యులు శ్రీ ఎర్రబల్లి చంద్రయ్య, బి. పన్నయ్య గారలు మాట్లాడిరి.

తదనంతరం ఆటల పోటీలలో గెలుపొందినవారలకు బహుమతులను శ్రీ రామచంద్రమీనన్ గారుబహుమానించిరి.

తదనంతరం స్వతంత్రదినోత్సవం జనగణ-మన ప్రార్థనతో ముగింపబడింది

కొందూరు

వరంగల్ తాలూకా కొండూరు గ్రామములో ఆగస్టు ఉదయం ప్రాథమిక పాఠశాలయందు త్రివర్ణపతాకావిష్కరణమునకు 120మంది విద్యార్థులు వందమంది పురజనులతో జాతీయ గీతములను పాడుచు వీధులందు తిరిగిరి. శ్రీ వీరంపల్లి వెంకటరావుగారి అధ్యక్షతన ఒకసమావేశం జరుపబడెను శ్రీ వెంకటప్పా రావు, శ్రీ పి. శ్రీహరి ఇందు మాట్లాడిరి

విద్యార్థులకు సమావేశములో పాల్గొన్న ప్రముఖులకు తేనీటివిందు యివ్వబడెను.

ఎల్లందు తాలూకా

ఎల్లందు తాలూకా లచ్చగూడెం, కట్టుగూడెం, పేరేపల్లి, సుంకెనలగూడెం, మూతివరం, ముకుందాపురం ధన్యాలపాడు గ్రామాలలో నూర్యాపేటతాలూకా కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యుడు శ్రీ వెంకటరమణ కాంగ్రెసు కార్యకర్తలు శ్రీ కె బుద్ధిరామారెడ్డి ఆధ్వర్యములో స్వాతంత్ర్యోత్సవాలు జయప్రదంగా జరిపించబడినవి. ఇతరకాంగ్రెసు కార్యకర్తలు అభిమానులు కె. సూర్యనారాయణ, సంకాని నారాయణ, యం. దామోదర్‌రావు, కె నరసింహారెడ్డి, దామోదర్ రెడ్డి మొదలగువారు ఈ కార్యక్రమములో పాల్గొని తోడ్పడినారు.

వెదవంగర

జనగాము తాలూకాలోని తోగ్రామములో 15 ఆగస్టునాడు గ్రామ కాంగ్రెసు కమిటీ అధ్వర్యాన ఉదయము 6 గంటలకు ప్రభాతభేరి జరుపబడెను ఉదయము 7-30గంటలకు (గంథాలయం వారకు సేకరించినస్థలం (చాపడి మందు) జండావందనం శ్రీ ఇంద్రసేనారెడ్డిగారిచే జరుపబడెను.

తర్వాత గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల ఆటలపోటీలు శ్రీ అనంతయ్యగారి అధ్యక్షతన జరిగెను. విద్యార్థుల వక్తృత్వ పోటీలు, ఉత్తలేఖనము, పాత్యవరనము, జరిపించబడి బహుమతులు ఇవ్వబడినవి. మిఠాయి పంచబడింది. సాయంత్రం సభజరుపబడెను.

లింగోజిగూడెం

రామన్నపేట తాలూకా లింగోజిగూడెం గ్రామ ప్రాథమిక పాఠశాల బాలబాలికలు గ్రామప్రజలు ఆగస్టు 15 ఉత్సవం జరిపిరి.

నల్లూరు

భువనగిరితాలూకా నల్లూరు గ్రామములో కడు వేడుకతో స్వాతంత్ర్య దినము జరుపుకోబడింది. ఆటలపోటీలు నాటక ప్రదర్శన, బుర్రకథ జరిగినవి.

పిన్నమాచర్ల

ఆత్మకూరు తాలూకా పిన్నమచర్ల గ్రామంలో శ్రీ వి. చంద్రశేఖరరెడ్డిగారి అధ్వర్యమున పతాకోత్సవము జరిగింది. సాయంకాలం బాలురు పాఠశాల బాల బాలికల ఆటలపోటీలు జరిగినవి.

చండూరు

చండూరు గ్రామమున స్వాతంత్ర్య దినోత్సవము అతివైభవముగా జరిగినది. ఉదయం విద్యార్థులు ప్రభాతభేరి జరిపిరి. పాఠశాల ఆవరణ పోలీసు స్టేషన్ పంచాయితీబోర్డు ఆవరణలో గ్రామ మధ్యమున పతాకవందనాలు అయా నాయకులు అధికారులచే జరుపబడినవి తాలూకా కాంగ్రెస్‌సమితి ఉపాధ్యక్షులు కాడిశెట్టి నరసింహస్వామి గారును జాతీయ పతాకారోహణగావించిరి విద్యార్థులకు మిఠాయిపంచిపెట్టబడెను విద్యార్థుల ఆటలపోటీలు జరిగెను. శ్రీధవళా శ్రీనివాసరావుగారి అధ్యక్షతన సాయంత్రం బహిరంగసభ జరిగెను. శ్రీనివాసరావు, యస్. లక్ష్మీనారాయణ, కె జగన్నోహనరెడ్డి కాడిశెట్టి నరసింహస్వామి, పి. లక్ష్మీనరస్యయ్యగారు చినహన్మంతుగారు పి. లక్ష్మయ్యగారలు మాట్లాడిరి ముద్దోజు సత్యనారాయణగారు పద్యములు పఠించిరి.

చిలుపలపేట

ఉదయం ప్రాథమిక పాఠశాల విద్యార్థులచే ప్రభాతభేరి జరిగెను విద్యార్థులు గ్రామస్తులు నడుమ గాంధీగారి జాతీయ పతాకము యొకుర వేసిరి సాయంత్రం సభకు గ్రామడెవలప్‌మెంట్ కమిటీ అధ్యక్షులు శ్రీ వనంతరావుగారు అధ్యక్షత వహించిరి ప్రాథమిక పాఠశాలవిద్యార్థులు శ్రీ ప్రభాకరరావుగారు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యత భారతీయులు మందుగా చేయవలసిన పనులనుగురించి తెలిపిరి. బహుమతి ప్రదానము జరిగెను.

హుస్నాబాద్

కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ గ్రామప్రజల సహకారముతో నిర్మింపబడిన మాధ్యమిక పాఠశాల భవన ప్రవేశోత్సవము గౌ॥ ప్రధానామాత్యులు శ్రీ బి. రామకృష్ణారావు గారిచే కరకారములో జరుపబడెను ఉత్సవము తిలకించుటకు సుమారు 10 వేలమంది వచ్చిరి.

15 ఆగస్టు స్వాతంత్ర్య దినోత్సవం శ్రీ బి. లక్ష్మీకాంతరావుగారి అధ్యక్షతన జరిగెను. జండా వందనము అనంతరము స్కూలు విద్యార్థులదినోద్యానము జరిగెను. బహుమతుల ప్రదానము చేయబడెను.

టేక్కాల్

అందోలు తాలూకా టేక్కాల్ గ్రామములో పాఠశాల, పోలీసుస్టేషను, గ్రామపంచాయితీ మరియు గాంధీభవనములపై పతాకాలు యెగురవేశారు. సాయంకాలం శ్రీ పి.ఎస్. కర్కగారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ఆటలపోటీలలో నెగ్గినవారికి బహుమతులు ఇచ్చిరి- రాత్రి పాఠశాలవిద్యార్థుల "జ్రతుకు తెరువు" అనే నాటకమును ప్రదర్శించిరి.

మొగిలిచర్ల

వరంగల్ తాలూకా మొగిలిచర్ల గ్రామములో శ్రీ యాదగిరిగారి నాయకత్వంక్రింద స్వాతంత్ర్య దినోత్సవము జరిగింది.

సుల్తానాబాద్

సుల్తానాబాదు తాలూకా కాంగ్రెసు వేతృత్వంక్రింద అతివైభవముగా స్వాతంత్ర్య దినోత్సవాలు జరిగినవి. ప్రభుత్వ మరియు ప్రభాతభేరులపై జాతీయపతాకాల ప్రతిష్ఠ జరిగింది రాత్రిజరిగిన బహిరంగసభలో ముగురు రెండువేలమంది ప్రజలు పాల్గొన్నారు.

కుందనపల్లి

గ్రామోపాధ్యాయులు శ్రీ జి. మురళీధరస్వామిగారు ఇతర ఉపాధ్యాయులు అత్యుత్సాహముతో త్రివర్ణ పతాకారోహణమొర్చి పాఠశాల భవనము అలంకరించిరి. పతాకారోహణ తరువాత శ్రీ హుసాసాహెబ్ క్లాసర్ జి. మురళీధరస్వామిగార్లు స్వాతంత్ర్య ముపన్యసించి మన భాధ్యత ల గూర్చి ప్రసంగించిరి.

శింగవాటం

పాఠశాలనుండి ఉపాధ్యాయులు బాలురు గ్రామపెద్దలు శ్రీరాధాకిషన్ రావు పోలకర్ణి శ్రీ వెంకటరామారెడ్డి గార్ల ఆధ్వర్యాన త్రివర్ణ పతాకము ఊరేగింపు జరిగెను.

ఝండావందనం అనంతరముప్రధానోపాధ్యాయులు స్వాతంత్ర్యోత్సవాన్నిగూర్చి ప్రసంగించిరి.

రామారెడ్డి

నిజామాబాద్ జిల్లా రామారెడ్డి గ్రామములో మాధ్యమిక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామప్రముఖులు స్వాతంత్ర్య దినోత్సవాలలో పాల్గొనిరి. వక్తృత్వపోటీ, ఆటలపోటీలు, నాటికా ప్రదర్శన జరిగినవి.

తిలక్‌నగర్

తిలక్‌నగర్ (బుసిరాజాపల్లి) అనే గ్రామ మధ్యంలో శ్రీ శేషగిరిరావు గారి అధ్యక్షతన ఆగస్టు 15వ త్రివర్ణ పతాకమారోపించ బడెను. స్థానిక విద్యార్థులు మరియు తదితర గ్రామ పౌరులు ధ్వజావందనం చేసిరి

బంట్వారం

నిజామాబాద్ తాలూకా బంట్వారము గ్రామంలో స్థానిక పాఠశాల తాలుకు ఉపాధ్యాయులు అధిక శ్రద్ధతో స్వాతంత్ర్యదినోత్సవాలు జరుపుకొన్నారు-

ఆలేరు

భువనగిరి తాలూకా ఆలేరు గ్రామములో శ్రీ వి శేషగిరిరావు, శ్రీ నరసింహారెడ్డి గారల అధ్వర్యమున స్వాతంత్ర్య దిన కార్యక్రమం నిర్వహింపబడింది.

నర్సంపేట

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భాన ప్రభుత్వ పాఠశాలలో 10 వ తరగతి పౌరసంభోత్సవం, ఆటలపోటీలు, బహిరంగసభ జరిగినవి.

సాయంత్రం 4 గంటలకు ఆటల పోటీలు జరిగినవి. స్థానిక ప్రముఖుడయిన శ్రీ నంగునూరి రంగారావుగారి ఆధ్వర్యమున 'క్రికెట్' ప్రారంభోత్సవము జరిగింది. స్కూలు ఆవరణలో బహుమాన ప్రదానం జరిగింది. రాత్రి 8 గంటలకు బాణాసంచాప్రదర్శనము జరిగినది.

గుడిపల్లి

స్థానిక పంచాయితీహాల్ (ఎన్.ఇ.ఎస్) వారు గ్రామప్రజల కృషితో కట్టబడినది. ఉదయం జాతీయజండావందనము చేయబడెను. సాయంత్రం ఆటల పోటీలు పాఠశాల మైదానములో జరిగెను. శ్రీ నాళ్ళ ఆంజనేయులు బహుమతులు నొసగిరి. శ్రీ అబ్దుల్ కాదరు గారు స్వాతంత్ర్య బుర్రకథ చెప్పిరి. శ్రీ గులాం అహమ్మద్ గ్రామసేవక్ గారు డెవలప్‌మెంటు గురించి ప్రజలకు వివరముగా చెప్పిరి. విద్యార్థులనాటక ప్రదర్శనము జరిపిరి.

కరీంకోట

ప్రాథమిక పాఠశాల విద్యార్థులు "ప్రభాతభేరి" పతాకోత్సవము జరిపిరి. శ్రీనివాసరావు పట్వారి అధ్యక్షతలో ఆటలలో గెలచిన విద్యార్థులకు బహుమతులు ఇనంగబడెను- గ్రామములో జరిగరపుచు "జై హిం డ్ క్లబ్" యేర్పాటు చేయుటకు శ్రీయుతశ్రీనివాసరావు పట్వారి, శ్రీ॥ హనుమంతరెడ్డి, శ్రీ॥ రాచమ్మ, శ్రీ॥ భీమన్నగార్లు పూనుకొన్నారు.

జయ్యారం

ప్రభుత్వ కేంద్ర ప్రాథమికపాఠశాలలో శ్రీ పి. విఠల్‌రావు ప్రధానోపాధ్యాయులుఆధ్వర్యమునతలపెడినపతాకార్యక్రమము జరుపబడినది. జండావందనం ఊరేగింపు పిల్లలకు పాలపంపకము మధ్యాహ్నం జరిగినవి. ఆటలపోటీలు సాయంత్రము గ్రామక్లబ్బు ఆటల పోటీలు జరుపబడినవి.

5 గంటలకుండి బహిరంగసభ, బహుమతి ప్రదానము, తేనీటివిందు జరిగినవి.

అవుతాపురం

జనగామ తాలూకా అవుతాపురం గ్రామములో స్థానిక ప్రముఖుడు శ్రీ పి.ఎస్.ఎన్. రెడ్డిగారి అధ్యక్షతన స్వాతంత్ర్య దిన కార్యక్రమ నిర్వహణ జరిగినది.

రేడియో

హైదరాబాదు

మంగళవారం, ఆగస్టు 23

411 0 మీటర్లు (730 కిలోసై

ఉ॥ 6 50 *సుప్రభాత్ (రి) 6-55కార్యక్రమవివరణ, 7-00తె.సా., 7-15 శారదా శ్యామ అయ్యంగార్: వీణ, 7 45 వి కమలాకర్, భజన్, గీత్, 8-00 అం.వా., 8-15 హిం.వా., 8-30 బాపూరావు జోషీ ఖయాల్, 9-00 *ప్రసార సమాప్తి-

మ॥ 12 30 *భక్తిగీతాలు (రికా) 12-50 మ వా, 1 00దేశభక్తి (రికా) 1-10 విరహవీథి(రికా), 1 50 తె.వా, 2-00 *ప్రసారసమాప్తి-

3-45 * పాఠశాలలకు (హిందీ), 4-15 *ప్రసారసమాప్తి-

సా॥ 5 30 *బాపూరావు జోషీ. ఖయాల్, 5-50 వి కమలాకర్ గీత్, భజన్, 6 00 మరాటీ కార్యక్రమము, 6-30 సరళ్ సంగీత్ (ఎ.రి), 6-40 స్థానిక ప్రకటనలు, 6-45 గ్రామగీతము, జానపదగీతాలు. పి. బి. బిరల్, 7 00 తె.వా, 7-15 గ్రామగీతము హుజూర్ నగర్‌లో కాయ ధాన్యముల పంట: (ఉలవలు), ప్రసంగము, పద్మనగర్ కా.వి ప్ర. ప్రాంతమునుండి త్రైమాసిక నివేదిక సంగీతపాఠము: జాతీయగీతము 7-45 క.వా, 8 00 పుస్తక సమీక్ష 8-15 కోరల ఉత్తరాలకు జవాబులు 8-20 గీతావళి. పి బి బిరల్, 8 30 శారదా శ్యామ అయ్యంగార్ వీణ, 9-00 అం.వా, 9-15 ఉ వా, 9 30 హవేలీ నాటిక(హిందీ) కె ఆర్.భట్నాగర్, 10-00 బాపూరావు జోషీ ఖయాల్, 10 30 *ప్రసార సమాప్తి-

— —

శ్రీమన్నారాయణ అగర్వాల్

ఇందోర్, ఆగస్టు 20

స్టేట్ కాంగ్రెస్ బి-ఎస్ టి-యు-సి లో విప్లవిన విశేషాల ఎ-బి-సి-డి ప్రధాన కార్యదర్శి శ్రీమన్ నారాయణ అగర్వాల్ ఇక్కడికివచ్చి పరిస్థితుల స్వయంగా విచారించి పరిష్కరించారు ఈ వివాదాలు రాష్ట్ర కాంగ్రెసు బలహీనపరచే స్థితిలోనికి వచ్చినవి-

(యు-పి-ఐ)

దేవరుప్పుల

స్థానిక మాధ్యమిక పాఠశాలలో ఉత్సాహముతో స్వాతంత్ర్యోత్సవము జరుపబడినది. ఉదయము ప్రభాతభేరి పాఠశాలా ప్రధానాధ్యాపకులు శ్రీ ఎం. శ్రీహరిగారిచే పతాకావిష్కరణముచేయబడినది. ఆటలపోటీలు రాత్రి శ్రీ మురి రాంరెడ్డిగారి ఆధ్వర్యమున పాఠశాలావరణములో బహిరంగసమావేశము జరుపబడినది. శ్రీఎం. శ్రీహరి నరహరిస్వామి,నరసింహారెడ్డి భర్మారెడ్డి గారలు (ఉపాధ్యాయులు) ఉపన్యసించిరి విద్యార్థులు భాజాబొహియొద్దీన్ న.ఉ. గారిచే నిర్వహింపబడిన కాగడాల డ్రిల్లు ప్రదర్శించిరి

"మన పాఠశాలా చరిత్రము" అను బుర్రకథ విద్యార్థి బృందముచే చెప్పబడినది.

ఒకేసారి ఆఖరి పర్యాయము

సమయము ముగియక మునుపే సంప్రదించండి

బ్రోకర్స్ అండ్ కో.

హైదరాబాదు స్టేటుబ్యాంక్, గన్‌ఫౌండరి ఎదుట.

భేదమును గమనించండి.

గవర్నమెంటు సెక్యూరిటీలు మరియు కంపెనీల షేర్లు

కొనిఅమ్మటలోను మరియు మీఆదాయమును లాభకరమైన

పెట్టుబడిలో పెట్టుటకు.

(A A)

నేటి రాత్రి నేటి రాత్రి

బిమల్‌రాయ్ సమర్పించు

'అమానత్'

తా; భారత్‌భూషణ్, చాంద్ ఉస్మాని, ప్రాణ్,

ప్యాలెస్ కమల్

హయ్దరాబాదు హయ్దరాబాదు

[Trupix] శ్రీ సినిధార్పొరేషన్ రిలీజ్

4వ సంయుక్త వారము

విఠల్ ప్రొడక్షన్స్ వారి 'కన్యాదానం'

(తెలుగు)

తా: శాంతరావు, సి. యస్. ఆర్, రాజనాల, దొరస్వామి, జానకి, బాలసరస్వతి, రమాదేవి, చంద్రకళ. హేమలత.

సాగర్ చిత్ర మార్కండేయ

హైద్రాబాద్. సికింద్రాబాద్. వరంగల్.

Trupix హనీ పిక్చర్స్ రిలీజ్.

సెంట్రల్ రైల్వే

పోయిన డాక్యుమెంట్లు.

ఈక్రింద చూపబడిన డాక్యుమెంట్లుఆయాస్టేషనులనుండిపోయినవి కావున ప్రజలు ఇట్టి వాటిని ఉపయోగించుకుంటే చట్టవిరుద్ధమని తెలుపనైనది -

(1) ఝాన్సీ -లోకల్ ఎక్స్‌ప్రెస్ ఫేర్ రసీదుబుక్ నెం. 3854 ఫాయిల్స్ ఆఫ్ ఫోలియో నెం.27 నుండి 50

(2) వాడిబందర్ - (ఎ) ఫారిన్ టూపే ఇన్‌వాయిస్. రసీదుబుక్, అన్ని ఫాయిల్స్ ఆఫ్ ఫోలియో నెం 316000 మరియు 361000, (బి) గేట్ పాస్ బుక్ నెం. 4034 కార్టుఫిస్ ఫాయిల్స్ ఆఫ్ ఫోలియో నెం. 1140 మరియు 406. దూప్లికేట్లలో (సి) టేఆర్డర్ బుక్ నెం. 908 ఫాయిల్ ఆఫ్ ఫోలియో నెం. 100. (డి) ఫారిన్ "టూపే" ఇన్‌వాయిస్ మరియు రసీదు బుక్ నెం. 376001/ టు 376099, రైల్వే రసీదు. ఫాయిల్ ఆఫ్‌ఫోలియో నెం. 6700, (ఇ) నగదు రైల్వే రసీదు బుక్ నెం. 6771 మరియు 6772 ఫాయిల్ ఆఫ్ ఫోలియో నెం. 1 యొక్క దూప్లికేట్లతో సహా, రెండు పుస్తకములు (ఎఫ్) అన్ లోడింగ్ మెమెం మరియు గేట్‌పాస్‌బుక్ నెం. 8339 మొత్తము 3 ఫాయిల్స్ ఆఫ్ ఫోలియో నెం. 81:

(3) కాయగాం - (ఎ) డబ్బు రసీదు బుక్ నెం. 797 ఉపయోగించని ఫాయిల్స్ ఆఫ్ ఫోలియో నెం. 25 నుండి 100. వరకు దూప్లికేట్లలో

(బి) బుక్ నెం. 2893. ఉపయోగించని ఫాయిల్స్ ఆఫ్ ఫోలియో నెం. 5 నుండి 100 వరకు దూప్లికేట్లలో.

(4) పూనా-లోకల్ ఎక్స్‌ప్రెస్ ఫేర్ రసీదుబుక్ నెం. 9097, ఫాయిల్స్ ఆఫ్ ఫోలియో నెం. 11 నుండి 50

(5) జబల్‌పూర్ - (ఎ) లోకల్ ఎక్స్‌ప్రెస్ ఫేర్ రసీదు బుక్ నెం. 339. కొంత ఉపయోగించినది. (బి) ఫారిన్ ఎక్స్‌ప్రెస్ ఫేర్ రసీదు. బుక్ నెం. 1595. కొంత ఉపయోగించినది:

(6) ఛిర్‌గాం:- డబ్బు రసీదుబుక్ నెం. 7088. ఫాయిల్ ఆఫ్ ఫోలియో నెం 100.

(7) కలాలి:- లోకల్ 'పాయిడ్' పార్సిల్ పేబిల్ బుక్ నెం. 2046 మొత్తము 3 ఫాయిల్స్ ఆఫ్ ఫోలియో నెం. 27.

(8) జక్‌గాం - లోకల్ ప్యాసింజరుల్ గేట్ టికెట్ బుక్ నెం. 6226 ఫాయిల్ ఆఫ్ ఫోలియో నెం 73

రైలు లైనులో గండ్లు

హైదరాబాద్, ఆగస్టు 20

గండ్లుపడటంవలన విశాఖపట్నం-పూర్ణి సెక్షన్ బ్రాడ్‌గేజ్ లైనులోనేటి సాయింత్రం నుండి కడలానగర్, భాల్కీలమధ్య రైళ్లు నూటిగా నడవడం నిలుపుచేయబడింది. 436 అప్ మరియు 485 డౌన్ రైళ్లు సికింద్రాబాదు అక్కడ ప్రయాణీకులు,సరకులు మార్చి పంపుతున్నది (యు పి ఐ)

మొరాకో అల్లరులు

ఫెస్, ఆగస్టు 21

మెక్నెస్‌కు ఆగ్నేయంలో గల ఫెస్‌పోర్టుపట్ట ప్రాంతానికి రాష్ట్రాలర్లతో జరిగిన ఘర్షణలో 60 మంది మొరాకోలు చంపబడినట్లు లేక గాయపడినట్లు జరిగినది. ఈపోరులో ఇద్దరు ఫ్రెంచి సైనికులు మరణించారు

[యు పి-ఐ]

వాగెన్లడిమాండు ఆమోదించుటకు చర్యలు

సికింద్రాబాద్, ఆగస్టు 21

వాగెన్‌లకై పెరుగుతున్న డిమాండ్‌ను ఆమోదించుటకై సికింద్రాబాదు వరంగల్ కాచీగూడా హైదరాబాద్‌లలోని గూడ్స్‌షెడ్‌లలో పనిగంటలు రెండు గంటలు హెచ్చించినది. ఇంతకు క్రితం ఇరవై నాలుగు గంటలు పనిచేసేవి ఇప్పుడు పదిగంటల వరకు పనిచేస్తూ ఉండగలవు ఇంకొక ఇంకొక 15 గూడ్సు షెడ్లలో ఇట్టి ఏర్పాట్లనే సెంట్రల్ రైల్వే చేసినది

[ఎ ఎన్ ఎస్]

ఆదిలాబాద్‌లో హర్తాళ్ళు

ఆదిలాబాద్, ఆగస్టు 20

శాంతియుతంగా సత్యాగ్రహులపై పోర్చుగీస్ పైనికులు రాక్షసంగా ప్రవర్తిస్తున్నందుకు ఆక్షేపణ సూచకంగా ఆదిలాబాద్ పట్టణమంతా పూర్తిగా హర్తాళ్ళాన్ని జరిపారు. (యు-పి ఐ)

యోగాసన ప్రాణాయామాలు

లింగయ్య యోగాసనములు వాయిద్యములు లేకుండా సంగీతాన్ని గూర్చి ప్రదర్శనలతోసహా ప్రసంగం చేస్తారు ఆగస్టు 24వ తేదీ సాయింత్రం 7గంటలకు బైరాబాద్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్‌లో. (ఎ-ఎన్-ఎస్)

దివాన్ బహద్దూర్ రాంగోపాల్ మిల్స్ లిమిటెడ్.

నోటీసు.

1913 సంవత్సరపు నెం. 7 రు ఇండియన్ కంపెనీస్ చట్టము యొక్క సెక్షన్ 289- బి (4) ప్రకారము.

ది దివాన్ బహద్దూర్ రామ్‌గోపాల్ మిల్స్ లిమిటెడ్ షేర్ హోల్డర్లకు...

1913 సంవత్సరపు నెం॥ 7 రు ఇండియన్ కంపెనీస్ చట్టము యొక్క 86 జె. (1) ఎ (1) అండ్ (బి) సెక్షన్ ప్రకారము ఈ క్రింద తెలుపబడిన ప్రకారము ఈ కంపెనీయొక్క ఆర్టికిల్స్ ఆఫ్ అసోసియేషన్‌లో కొన్ని మార్పులు చేయుటకు కేంద్ర ప్రభుత్వ ఆమోదము కొరకు దరఖాస్తు యివ్వబడినదని యిందు మూలముగా నోటీసు యివ్వడమైనది.

(1) ఆర్టికిల్ నెం॥ 84 రు - దీని ప్రకారము డైరెక్టర్ల యొక్క కనీసపు సంఖ్య 3 నుండి 6 వరకు ఎక్కువ సంఖ్య. 6 నుండి 12 వరకు హెచ్చించబడినది.

(2) ఆర్టికిల్ నెం॥ 103 రు.- దీని ప్రకారము అధమ పక్షమున హాజరు కావలసిన డైరెక్టర్ల సంఖ్య 3 నుండి 5 వరకు హెచ్చించబడినది.

(3) 86 ఎ నంబరు గల క్రొత్త సూత్రమును చేర్చుట - ఈ సూత్రాన్ని అనుసరించి పది లక్షల రూపాయలు లేక అంతకు మించి ముఖ విలువ గల డిబెంచర్లు కొనువారు మరియు కంపెనీ మధ్య కుదుర్చుకోబడిన యేదేని డిబెంచర్ ట్రస్టు డీడ్‌లో వుండునట్టి డిబెంచర్ ట్రస్టీలు జారీ అయిన డిబెంచర్ల డబ్బు యేకొద్దిభాగమైనను కంపెనీవారు చెల్లించకుండా యున్నంతకాలము సదరు కంపెనీ డైరెక్టర్ల బోర్డుకు ఒక డైరెక్టరును నియమించవచ్చును. ఈ విధంగా నియమింపబడిన డైరెక్టరు వంతు సాలీన రిటైరు కావలసిన అవసరముండదు. అతడు యోగ్యతాధ్రువీకరణ పత్రాలు పొంది యుండవలసిన పనిలేదు.

బోర్డు ఆఫ్ డైరెక్టరుల ఉత్తర్వుల ననుసరించి

ది దివాన్ బహద్దూర్ రాంగోపాల్ మిల్స్ లిమిటెడ్.

లక్ష్మీనారాయణ రాంగోపాల్ అండ్ సన్సు లిమిటెడ్, ఏజంట్లు

సం॥ గోపికిషన్ మురళీధర్, గవర్నింగ్ డైరెక్టరు.

18-8-1955, హైదరాబాదు- (ద)

సాంఘిక సంక్షేమ కార్యకలాపాల విస్తరణ

శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్ వివరణ

ద్వితీయ ప్రణాళిక కాలంలో గా మరో అయిదువేల సంస్థలకు కేంద్ర సాంఘిక సంక్షేమ సమాజంవారి సహాయ కార్యక్రమం విస్తరింపజేయబడుతుందనీ, అప్పటికి మొత్తం 50 వేల గ్రామాలు సాంఘిక సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలక్రింద సహాయం పొందగలవనీ, కేంద్రసాంఘిక సంక్షేమ సమాజ అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్ గతరాత్రి ఆలిండియా రేడియో ఢిల్లీకేంద్రంలో ప్రసంగిస్తూ చెప్పించారు.

శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్ యింకాయిలా అన్నారు -

ప్లానింగు కమీషను సిఫార్సులను సరించి, భారతప్రభుత్వం కేంద్రసాంఘిక సంక్షేమ సమాజాన్ని నెలకొల్పి యిప్పటికి సరిగా రెండేళ్ళయింది. ఈ రెండేళ్ళలో మా సమాజం సాంఘిక సంక్షేమాన్ని అభివృద్ధిచేసే సంకల్పంతో మూడువందల కార్యకలాపాలను సాగించింది. అవివరసగా ఒకటి సాంఘిక సౌకర్యాలను సమాజసంక్షేమాన్ని అభివృద్ధి చేయడానికి ప్రజలు స్వచ్ఛందంగా చేస్తున్నకృషిని ప్రోత్సహించి, ఆర్థికంగానూ ఇతరవిధాలుగానూ సహాయపడటం, రెండు-ముఖ్యంగా గ్రామాలలోని స్త్రీ శిశువుల యోగక్షేమాలను సంరక్షించేనిమిత్తం గ్రామశ్రేయోభివృద్ధి ప్రాజెక్టులను చేపట్టడం పారంభించడం, మూడు- గ్రామాలలో ప్రసూతివైద్య సౌకర్యాలు శిశుసంక్షేమ సౌకర్యాలు పెంపొందించవలసిన ఏర్పాటు చేసి, స్త్రీ శిశు యోగక్షేమాలను సంరక్షించే నిమిత్తం గ్రామస్థాయి కార్యకర్తలకూ,ఆరోగ్య సంరక్షణ నిర్బంధించి తర్ఫీదు చేయడానికి ఒక కార్యక్రమం పారంభించబడింది.

దిక్కులేని అనాదలను సంరక్షించడం, మాతాశిశు సంక్షేమాభివృద్ధిలో నైన కార్యకలాపాలను స్వచ్ఛందంగా నిర్వహిస్తున్న 2 వేల సంస్థలకు యీ రెండేళ్ళలో కేంద్రసాంఘిక సంక్షేమ సమాజంవారు ఆర్థికంగా ఎంతో సహాయంచేశారు సాంఘిక సంక్షేమ సంరక్షణ బాధ్యతను నిర్వహించడంలో ప్రభుత్వంతోపాటు సమాజంకూడా పాల్గొనాలనీ, యీ ఉభయుల పరస్పర సహకారంవల్లనే యీ సమస్య సంతృప్తికరంగా పరిష్కారం కాగలదనీ అంతాఅంగీకరించే విషయమే. కాగా, స్వచ్ఛంద సంస్థలకు చేసిన యీ ధనసహాయం దుర్వినియోగం కాకుండా చూడడానికి సంక్షేమ సమాజంవారు తగిన ఏర్పాట్లుచేశారు.

ప్రస్తుతం 225 సంక్షేమ విస్తరణ పథకాలు దేశంలో అమలు జరుగుతున్నాయి. సుమారు 5 వేల గ్రామాలకు ఈపథకాలు ఉపయోగపడుతున్నాయి. ప్రథమ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయేలోగా మరో 100 పథకాలు ప్రారంభించబడతాయి.

రాష్ట్ర సంక్షేమ సలహా సంఘాలు అనేక ముఖ్యమైన బాధ్యతలను నిర్వహిస్తున్నాయి. గ్రామప్రాంతాలలో సంక్షేమ విస్తరణ ప్రాజెక్టుల నిర్వహణ, గ్రామసేవికల శిక్షణ కార్యక్రమాల నిర్వహణ, ఏ ఏ స్వచ్ఛంద సంస్థలకు ఆర్థికసహాయం చేయాలనే విషయమై సలహాలుఇవ్వడం, రాష్ట్రప్రభుత్వాలకు కేంద్రసాంఘిక సంక్షేమ సమాజానికి మధ్యవర్తులుగా వ్యవహరించడం, ఇత్యాది విధిబాధ్యతలనేకం ఈసంఘాలు నిర్వహిస్తున్నాయి. 2 వేలమంది సాంఘిక సంక్షేమ కార్యకర్తలతోకూడిన దేశవ్యాప్తమయినవ్యవస్థకంటే ఏడాదినుంచి ఈసంక్షేమ కార్యకలాపాలను నిర్వహిస్తోంది కేంద్ర సాంఘిక సంక్షేమసమాజంవారి కార్యకలాపాలను వివరించే కరపత్రాలనేకం ప్రచురించబడ్డాయి. ఇంగ్లీషులోసాంఘిక సంక్షేమంలోనే మాసపత్రిక ప్రచురించ బడుతోంది. హిందీలోనూ అనేక ప్రాంతీయ భాషలలోనూకూడా త్వరలోనే పత్రికలు వెలువరించబడతాయి,కొన్నిడాక్యుమెంటరీచిత్రాలు కూడా తయారుచేయబడుతున్నాయి.

ద్వితీయ ప్రణాళికక్రింద మరో 5 వేల స్వచ్ఛంద సంస్థలకు సహాయకార్యక్రమాన్ని విస్తరింపజేయాలనీ దేశమంతటా మరో 1000 గ్రామసంక్షేమాభివృద్ధి ప్రాజెక్టులను నెలకొల్పాలనీ సంకల్పించబడింది. అంటే 1951 వ సంవత్సరంనాటికి దేశంలో మొత్తం సుమారు 5 వేల గ్రామాలకు సాంఘిక సంక్షేమ కార్యకలాపాలు విస్తరింపజేయబడతాయన్నమాట. కొత్త కార్యక్రమాలక్రింద పట్టణ ప్రాంతాలలో కూడా అనేకసౌకర్యాలు ఏర్పాటు చేయబడతాయి. దిక్కులేని వృద్ధులకూ వికలాంగులకూ పిల్లలకూ, కారాగార శిక్షలు, ఇతరవిధాలశిక్షలుపొందిబైటికి వచ్చిన పిల్లలకు, కార్మిక స్త్రీల శిశువులకు ఈపథకాలక్రింద ప్రత్యేక సౌకర్యాలనేకం ఏర్పాటు చేయబడతాయి

సాంఘిక సంక్షేమ కార్యకలాపాలను సమర్థంగా నిర్వహించ గలందులకై చట్టరీత్యాకూడా ఎంతో కృషి జరుగవలసివుంది.

పట్టణ ప్రాంతాలలో కుటుంబ సంక్షేమాభివృద్ధి నిమిత్తం ఒకపథకం ప్రారంభించబడింది. సుమారు 500 కింది తరగతి కుటుంబాలకు చెందిన స్త్రీలకు నిప్పుపెట్టెలు తయారు చేయడంలో శిక్షణ కాచ్చి పనకల్పించే నిమిత్తం న్యూఢిల్లీలో ఒక నిప్పుపెట్టెల ఫ్యాక్టరీ నెలకొల్పబడింది, విజయవాడ, పూనా, హైదరాబాదులలోకూడా ఇట్టిఫ్యాక్టరీలను నెలకొల్పే విషయమై దర్యాప్తులు జరుగుతున్నాయి. వచ్చేఅయిదేళ్ళలో అయా పథకాల నిర్వహణకు కావలసిన 8000 మంది గ్రామసేవికలను తర్ఫీదుచేసే బాధ్యత, కస్తూర్బా గాంధీ జాతీయ స్మారకనిధి వారికి అప్పగించబడింది. 10000 మంది మంత్రసానులను, 60,0 మంది దాదులనుతర్ఫీదుచేయడానికి ఆరోగ్యశాఖవారు ఒక పథకం రూపొందిస్తున్నారు. ఇంతవరకు నిర్వహించిన కృషిని క్రమబద్ధం చేసి సరిఅయిన ప్రాతిపదికపై సమన్వయపరచి అభివృద్ధి పరచడానికికూడా ఒకపథకం తయారుచేయబడుతోంది.

ఈ రెండేళ్ళలో సాధించిన అభివృద్ధినిబట్టిచూస్తే మున్ముందు ఈ సంస్థ యింకా జయప్రదంగా తనవిధి బాధ్యతలను నిర్వహించగలదని విశ్వాసం కలుగుతున్నది. ప్లానింగుకమీషను వారు భారతప్రభుత్వమూ, విద్యాశాఖలు దలైన ఇతరశాఖలు తత్కృషిలో కేంద్ర సాంఘిక సంక్షేమ సమాజానికి తమ విధంగా తోడ్పడుతున్నందుకు కృతజ్ఞత తెలుపుతున్నాను. దేశంలోని వివిధ స్వచ్ఛందసంస్థలు మున్ముందు ఇతోధికంగా సహకరించగలవని ఆశిస్తున్నాను.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికక్రింద సాంఘిక సంక్షేమ కార్యకలాపాలు బహుముఖాలుగా విస్తరించి, శ్రేయోరాజ్య లక్ష్యసిద్ధికి మరింత దోహదం చేకూర్చగలవని విశ్వసిస్తున్నాను.

(ఆలిండియా రేడియో సౌజన్యంతో)

రేషనింగ్ శాఖ నాగజిటెడ్ ఉద్యోగుల సంఘం

హైదరాబాద్, ఆగస్టు 20

రేషనింగ్ శాఖకు చెందిన నాన్‌గజిటెడ్ ఆఫీసర్ల యూనియన్ జనరల్ బాడీమీటింగ్ జరిగి రిటెంచిచేయబడిన ఈశాఖకుచెందిన ఉద్యోగుల పరిస్థితులకూడా చేయబడుతై తీసుకొనవలసిన చర్యల గూర్చి సిద్ధంచేయబడిన మెమొరాండం చర్చించబడినది. ఇది ప్రభుత్వానికి త్వరలో అందచేయబడగలదు. ఇందులోచేయబడిన సలహాలువచ్చేద్వితీయ ప్రణాళికలో రేషనింగ్ ఉద్యోగులకు ప్రాధాన్యత యివ్వడం, 25 సంవత్సరాల సర్వీసు పూర్తిచేసుకొనడం వల్లరిటైర్ యిన ఉద్యోగుల స్థానంలోవారినియమించడం మునిసిపాలిటీకు డైరెక్టరిక్రూట్‌మెంట్లు ఆపడం మున్నగునవి కలవు [ఎ ఎన్.ఎస్.]

బోధన్‌లో హర్తాళ్ళు

బోధన్, ఆగస్టు 21

గోవా స్వాతంత్ర్యదినమైనట్లు సాంఘికధూరి నూదళ్ళగా ఆగస్టు 21నఇక్కడ హర్తాళ్ళర జరిగినది. ఈ సందర్భంలో ఒక సభకూడా జరిగినది. (ఎ-ఎన్ ఎస్)



అఖిల భారత కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీయూధవన్ నాయర్ యిటీవల హైదరాబాదు వచ్చిన సందర్భంలో ముఖ్యమంత్రి శ్రీబూర్గుల రామకృష్ణారావు, రెవిన్యూమంత్రి శ్రీకొండా వెంకటరంగారెడ్డిగారలతో సమావేశమైనప్పటిచిత్రం

దైనందిన జీవితంలో క్రమశిక్షణ ఆవశ్యకత

వ్యవసాయ మంత్రి డాక్టర్ చెన్నారెడ్డిగారి అభిభాషణ

నిజాంబాద్, ఆగస్టు 21

రాష్ట్ర వ్యవసాయమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి హైదరాబాద్ పశ్చిమ డివిజన్ డిప్యూటీ కలక్టర్ విశ్రాంతి రెడ్డి, కొండా గోపాల్‌రెడ్డి గారల వెంట నాపియర్స్ లైనులో నడుపబడుతున్న నేషనల్ వాలంటీర్స్ నిర్బంధ క్యాంపును దర్శించారు మోక్షపెట్టినారు. ఇక్కడ మొత్తం 500 మంది శిక్షణ పొందుతున్నారు. దీనికి ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు ఆగస్టు 1 న ప్రారంభోత్సవం చేసిన విషయం పత్రికా పాఠకులు ఎరుగుదురు.

మంత్రిగారిని హైదరాబాద్ జిల్లా కలక్టర్ మహమూద్ బాబీబాడ్డీన్, క్యాంపు కమాండింగ్ ఆఫీసర్ క్యాప్టెన్ పి. కె మూర్తి ఆహ్వానించి శిబిరములు అర్థరాత్రి రిహార్సల్ చేసుకొనబడినవారు పొందుకున్న శిక్షణ చూసినారు. రిక్రూట్లకు వారి దినచర్య చూసినారు. రిక్రూట్లకు వారి రకరకాల వ్యాయామాలు, ఆయుధాల ఉపయోగంలో శిక్షణ ఇవ్వబడుతున్నది. ఒకప్రక్కకు రిక్రూట్‌లలో ఒకరకు ముత్యాలరావు ఎం ఎల్ ఎ హిందీ నేర్పుతున్నారు.

శిక్షణ విషయాలలో మంత్రిగారు ఆసక్తిని కనబరచారు- రిక్రూట్‌లు హైదరాబాద్ జిల్లాలోని ప్రాజెక్టు ప్రాంతములలో ఆటలకు ఇతర పనులను నిర్వహించడాన్ని ప్రశంసించారు. వారు మరీ పనగానాలబడిన రిక్రూట్ల సమూహాముందు వ్యవసాయమంత్రి చెన్నారెడ్డిగారు పసంగించారు భారత సైన్యం ఉత్తరు సాంప్రదాయాలు కలదని ఈ శిక్షణ పొందుతున్నవారు అదృష్టవంతులని పేర్కొన్నారు. క్రమశిక్షణ దేశభక్తిలో భారత సైన్యం ప్రపంచపటమ్ ఇతర రాజ్యాల సైన్యానికి తీసిపోదు. అహింస ఇలహింసలు ఏకకాలాన పాటించేదిగా తలదగూడదని ఇలంగలవారు సూక్ష్మకులుకూడ అనుసరించదగినదని మంత్రిగారు అన్నారు.

ఈ క్యాంపులో శిక్షణ పొందుతున్నవారు గోవాకు పంపబడగల రని కొందరు వ్యాపింపచేసిన వదంతులు ఖండిస్తూ ఇట్టివార్తలు ఆధారరహితాలని భారతప్రభుత్వం గోవాకు సైన్యాన్ని పంపకలదనన్నట్లు తప్పుడు రిక్రూట్లకు ఎందుకు పంపుకుందని ప్రశ్నించారు- అందువల్ల రిక్రూట్ల బంధువులు తమ తండ్రులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని రిక్రూట్లు గోవాకు వెళ్ళదలచినట్లయితే వారు అనుమతింపబడరని స్పష్టంచేశారు.

(ప్రక్రమ శిక్షణ ప్రాధాన్యాన్ని మంత్రిగారు వివరించారు. క్రమశిక్షణ సైన్యంలోనే కాదు ప్రతి పౌరుని దైనందిన జీవితంలోకూడా అవసరమైన దని ఇక్కడ శిక్షణ పొందుతున్న వారు దేశానికి ఉపయోగకరమైన పౌరులుగా తయారు కాగలరని తన విశ్వాసాన్ని చాటారు.

క్యాంపు ఆఫీసర్ మంత్రిగారు ప్రసంగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ చెన్నారెడ్డిగారు తర్వాత రిక్రూట్ నివరించే బారక్‌లు భోజనంచేసే లంగర్‌ఖానాల చూచారు- మెడికల్ ఇన్‌స్పెక్షన్ కదిగినూడ చూచారు- క్యాంపు నడుర్థంగా నిర్వహింపబడుతున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు- [ఎ-ఎన్-ఎస్-]

రైల్వే స్టేషన్‌లలో సౌకర్యాలు

రు. 8 లక్షలకు పైగా ప్లాట్ ఫారములపై కప్పులు, బెంబీల ఏర్పాటుకై

హైదరాబాద్, ఆగస్టు 21

సెంట్రల్ రైల్వేను ఉపయోగించు కొనువారికి సౌకర్యాల చేకూర్చే కమిటీ నిర్ణయాన్ని అనుసరించి, 1956 57 ఆర్థిక సంవత్సరంలో రు. 823900 తో కొన్ని సౌకర్యాలు కలిగింపబడుతున్నాయి. దీనిలో అడిగ్‌మెంట్ మరియు అప్పర్ కళాశాల హాలులవద్ద ప్లాట్‌ఫారములపై కప్పుల వేయుటకు బెంబీలకై రు. 28 వేలు ఒకొక్కదానికి అప్పుగూడా ప్లాట్ అమ్ముగూడా నాగ్‌పూర్‌ల ప్లాట్ ఫారములపై కప్పు వేయుటకు ఒకొక్క దానికి రు 15 వేలు వరంగల్ ప్లాట్ ఫారం ఎత్తును హెచ్చించుటకు రు. 15 వేలుకలవు

తెలుగులో వయోజన సాహిత్యం

హిమాయత్ సాగర్ గోష్ఠిలో

హైదరాబాద్, ఆగస్టు 21

ఆంధ్ర హైదరాబాద్ రాష్ట్రాల విద్యాశాఖలు, ఆంధ్ర హైదరాబాద్ రాష్ట్రాల కమ్యూనిటీ ప్రాజెక్టుల డైరెక్టరేట్లు సమష్టిగా వయోజనులకు బనికివచ్చే తెలుగు సాహిత్యాన్ని గూర్చి ఒక సమావేశాన్ని జరుపనున్నవి. రేపు పదిగంటలకు హిమాయత్ సాగర్‌లోని సాంఘికవిద్య ఆగ్రనైజర్ల శిక్షణ కేంద్రంలో విద్యామంత్రి గోపాల్‌రావు ఎక్బోటే ఈ సమావేశాన్ని ప్రారంభిస్తారు.

వయోజనులకు బనికివచ్చే సాహిత్యాన్ని తెలుగులో ఎ త ఉన్నదో పరిశీలించడమే ఈ సమావేశ ఉద్దేశం ఇట్టి సాహిత్య అధికంగా సృష్టించుటకు గూడా తగు నిర్ణయాలు తీసుకొనబడగలవు, వయోజనుల విద్యాబోధన పద్ధతులు ఇందు చర్చింపబడుతవి. 20 మిలియన్ల తెలుగు ప్రజలలో అధిక సంఖ్యా నిరక్షరాస్యులది. ప్రస్తుతం దొరుకుతున్న సాహిత్యాన్ని వయోజనుల అక్షరాస్యుల చేయుటకు వినియోగించుకొనవలసి నదిగా సాంఘిక విద్యా అధికారులు ప్రోత్సహింపబడగలరు. ఈ విద్యా గోష్ఠి నాలుగు రోజులపాటు జరుగుతుంది. డెవలప్‌మెంట్ కమీషనర్ జహీర్ అహమద్, విద్యాశాఖ కార్యదర్శి ఎల్ ఎన్. గుప్త, పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ డైరెక్టర్ డి.డి. కుందార్‌గర్ విశ్వవిద్యాలయ జర్నలిజం డిపార్టుమెంట్ అధ్యక్షులు ఈడల్ కదితయలు ఇందు పాల్గొంటారు. వయోజన శాల శిక్షల తయారు చేయుటకు సూత్రాలు, గ్రామపాఠశాలకు వయోజన విద్యకు ఉండవలసిన సంబంధం, సాంఘికవిద్య కమ్యూనిటీ డెవలప్‌మెంట్‌కు విద్యకు ఉండవలసిన సంబంధం గ్రామ అక్షరాస్యతా ఉపాధ్యాయుల శిక్షణా సాహిత్య కార్యక్రమాలకు ప్రభుత్వశాఖలకు ఉండవలసిన సంబంధాలపై చర్చ జరుగుతుంది. ఈ సందర్భంలో తెలుగు గ్రంథాల ప్రదర్శనశిబిరాల ప్రదర్శన ఏర్పాటు చేయబడుతున్నది. ఇట్టివే సాహిత్య కార్యక్రమాలు తమిళనాడు కన్నడ ప్రాంతాలలో జరుపబడుతవి.

ప్రజలుపూనుకొంటేనే ప్రాజక్టుల విజయం

ప్రభుత్వంవైపు చూడక తమంత తాముగా నిర్మాణానికి సంకల్పించాలని నెహ్రూ

సితాపూర్, ఆగస్టు 21

ప్రధాని నెహ్రూ నిన్న సాయింత్రం యిక్కడ భారత సేవక సమాజ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ సామాన్య ప్రజలు ప్రభుత్వం వైపు చూడక పెద్ద ప్రాజక్టుల్ని తమంత తాముగా నిర్మించ సంకల్పిస్తేనే అవి విజయ వంతమవు తాయన్నారు.

రోడ్డుకట్టల నిర్మాణంలో సమాజ కృషిని ప్రధాని అభినందించారు.

చైనాలో ఒక ప్రాంతంలోగల ప్రజలు యాభైమూడు- 20 లక్షల మంది—మూడు నెలలలో ఒక పెద్ద కట్టను నిర్మించడం చైనా కెర్పిన భారతి ఇంజనీర్లకు అచ్చెరువు కలిగిందని ఆయనన్నారు. ఆ ప్రజలకు చాలా తక్కువ కూలి యిచ్చారు కాని వారు ఈ కట్ట నిర్మాణంవలన తమకు కలిగే ప్రయోజనాలను వారు గుర్తించారు.

"ప్రజల్ని స్వయం సహాయానికి ప్రోత్సహించడానికి యిది మనల్ని ఉత్సాహ పరిచింది. కోసి కృష్ణ మూడు పాతాలను నేర్పినది మొదటిది రైతుల్ని ప్రోత్సహిస్తే వారు అట్టి కృషి చేయగలరని, రెండవది సకాలంలో తగుజాగ్రత్త తీసుకొంటే భారత రైతులు కష్టించి పని చేయగలరని, మూడవది సమాజ కార్యకర్తలు నిర్వహణలో పక్షే యిబ్బందుల్ని ఎలా తొలగించుకోవాలో నేర్చుకొన్నారు" అని శ్రీ నెహ్రూ అన్నారు.

ఆత్మవిశ్వాసం, స్వయంసహాయాల ప్రాధాన్యతను ప్రస్తావించి ప్రధాన సంకల్పాలే కార్యకలాపాలు విద్యార్థులకు మంచివన్నారు.

నెహ్రూకు పర్సు బహూకరణ

వ్యాపార వాణిజ్య సంఘంతో సహా వివిధ స్థానిక సంస్థలు ప్రధాని నెహ్రూకు రు 3,0,0 పర్సును బహూకరించినవి.

32 కర్ర ముక్కలతో చేయబడిన చెక్కడము, చెక్కపై స్వాగత పత్రం నెహ్రూకు బహూకరించబడినవి.

ఆయన సితాపూర్‌కంటే ముందు ప్రధాని ప్లేస్డ్ ఫ్యాక్టరీలను సందర్శించారు.

స్కూటర్ పైలెట్ స్కీము

బెంగుళూర్, ఆగస్టు 20

మైసూరుస్టేటు స్కూటర్స్ అండ్ వైర్లు అసోసియేషన్ గ్రామాల అభివృద్ధికై ఒక స్కూటర్ పైలెట్ ప్రాజెక్టును చేపట్టగలదు. ఒకొక్క జిల్లాను తీసుకొని దానికి చెందిన స్కూటర్లు గరల్ గైడ్స్ ఒక వెనుకబడిన గ్రామానికి తీసుకొని వెళ్ళబడుతాయి అక్కడ వీరు ఆ గ్రామ అభివృద్ధికై కృషి చేయవలసి ఉంటుంది రోడ్లు వేయడం, స్కూలు బిల్డింగుల కట్టడం మురికి కాల్వల నిర్మాణం వెంబడను వాటిని వీరు చేపట్టుతారు.

సెప్టెంబరు 17, 18 తేదీలలో

మకరంజాహీ రోడ్డు ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఫలపుష్ప కాయగూరల ప్రదర్శన జరుగుతుంది

(ఎ- ఎన్-ఎస్)

అఖిల హైదరాబాదు

వర్కింగు జర్నలిస్టుల యూనియన్ తరఫున ఆగస్టు 22వ తేదీ పదిగంటలకు మహబూబ్ (గంథ సంగ్రహాలయంలో హ్యూమాన్ దినం జరుపబడుతుంది- మిలాప్ మేనేజింగు ఎడిటర్ యుద్ధవీర్ అధ్యక్షతవహిస్తారు-

సరములలో పటుత్వము- తగ్గినప్పుడు శరీర దారుఢ్య మంతా తగ్గినట్లే

దురదృష్టము, వ్యాధులత, అమిత కష్టము దీర్ఘమైన అజీర్ణము, మీ నరముల దుర్బలమునకు కారణములు.

ముఖము, ముఖవర్చస్సు ఛాయింకులు, ఆత్మహత్య తలంపు మతి విభ్రమము, ఇవి దీనియొక్క ఘోరమైన కర్యవసానము.

నరముల దుర్బలత్వమునుండి పొందుటకు విముక్తి పొందుడు.

ప్రసిద్ధ ఖ్యాతిచెందిన "నవరత్న కల్ప" వాడండి

రవలు, రత్నములు, ముత్యములు, పగడము, పచ్చ, గోమేధికము, నీలము, నీలమణి వగైరా తొమ్మిది విలువగల రాళ్ళు కలిసినది.

కనిపెట్టినవారు.-

కవిరాజ్ పండిత్ దుర్గాదత్ శర్మ వైద్య వాచస్పతి

వివరములకొరకు సంప్రతించండి:-

The Manager, Navaratna kalpa pharmacy, Jullandher city (India)
Grams. Navaratna,
Phone. 401

వాడేయ్యువ్యాపారులు

గుబ్బాబుచ్చయ్య గారి వెంకటేశం కమీషన్ ఏజంట్ (కల్దారు రోటు)

హైదరాబాద్ 21-8-1955

120 శేర్ల పల్లా ఒక్కంటికి

పసుపు	195-0-0 220 0-0
పెసుర్లు	23--0 28 8-0
డొడ్డుబియ్యం	38 8-0 41-0-0
సెంబర్లు	41-0-0 43-4-0
సాంబర్లు	48 0-0 53-0-0
నూకలు	25-0 0 30-0 0
గొట్టిబియ్యం	35-0-0 36 0-0
కందులు పెద్దవి	36 8 0 38 0 0
కందులు చిన్నవి	33-0-0 33-2-0
మినుములు	39 6 0 40-8-0
అంకలు	25-12 0 27-0-0
పెసలు	25-0-0 29-11-0
ఉలవలు	21-0-0 22 0-0
బెల్లం	31 0 0 32-0-0
బెల్లకొన్నలు	23 0 0 26 0 0
మిరపకాయలు	95-0 0 130-0-0
ఉల్లిగడ్డ కొత్తది	15-8-0 19-8 0
చింతపండు	25-0-0 30-0-0
జీలకర్రలు	29-0-0 29-4-0
తెల్లనువ్వులు	60-0-0 75-0-0
ఇలాతిపలుకులుచిన్నవి(నం 18)	40-0 0
బోధనకక్కిరి (నం॥